


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 11 ఆగస్టు 2025

పేజీలు 13


## ధర్మాస్పత్రుల్లో..
# అవినీతి 'శిఖామణి'!


ర్ధరాత్రి వైద్యం కోసం పోతే.. వెనక నుండి ఉడుము పట్టు
మేలైనా కామాంధుడు!
టచ్ చేస్తే కలెక్షన్‌లో "కీ"రోల్..
కట్టడి చేయకపోతే కూటమి ప్రభుత్వానికే అపకీర్తి ఖాయం
• వారం తర్వాత జిల్లా కలెక్టర్ కు స్పందనలో నివేదించిన బాధితులు
టచ్ చేస్తే ఆ ఉన్నతాధికాలకు నెలనెలా




కామాంధుడిని కంటికి రెప్పలా కాపాడుతున్న వైనం

బయట శ్రీరంగనీతులు, లోలోపల దుప్పటి పంచాయతీ. చేసేవన్నీ తప్పుడు పనులు. చేతులు కాలితే మాత్రం కులం కార్డు అడ్డు. ఆ అధికారిణి అక్రమ కాసుల దాహానికి ఆ మేలైన కామాంధున్ని అడ్డం పెట్టుకొని నెలసరి మామూళ్లు రూ. లక్షల్లో వసూళ్ల పర్వం. వెరసి ఆ సొంత శాఖలోని సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఆ కామంధుడి బహిరంగ వసూళ్లు ధర్మస్పత్రుల్లో ఆ సూపరింటెండెంట్‌ను అవినీతి శిఖామణిగా మార్చేశాయి. ఇదే విషయంపై ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ గోప్యంగా విచారణ జరిపితే ఆ అవినీతిమణి గుట్టు రట్టు కావడం ఖాయమని ఆ శాఖ ఉద్యోగులే అంటున్నారు.

అనంతపురం, మేజర్ న్యూస్



### సెలవు కావాలన్నా ఇచ్చుకోవాల్సిందే!

వామ్మో!! ఇక్కడే అసలు తిరకాసు దాగి ఉంది. అనంతనగరంలోని సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆ అధికారిణి నర్సులందరికీ సూపరింటెండెంట్ హెచ్ వో డి. ఆ రెండు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏ నర్సుకు సెలవు కావాలన్నా, షిఫ్ట్ డ్యూటీ కావాలన్నా, డ్యూటీ వేయాలన్న, పనీ పాట లేని వార్డులు కేటాయించాలన్నా డబ్బులు మాత్రం ఇవ్వాల్సిందే అన్నది అక్షర సత్యం. ఆ అక్రమ వసూళ్లు చేసేది మాత్రం ఆ అధికారిణి కాదు సుమీ. ఆ మేలైన కామాంధుడే. ఈ మణి కాదు.. కాదు ఆ అవినీతి శిఖామణి ఆ మేలైనా కామాంధున్ని అక్రమ కాసుల వసూళ్లకు వారధిగా పెట్టుకొని చేస్తున్న వసూళ్లు నెల నెలా రూ. లక్షలు దాటుతున్నాయి. ఈ అవినీతి శిఖామణి బాధ్యతలు తీసుకున్నప్పటినుండే ఈ అవినీతి రాజ్యమేలుతున్నదని, మునుపెన్నడూ లేని విధంగా గత 15 ఏళ్ల చరిత్రను ఈమె తిరగరాస్తుందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

02 పేజీలో

- ఇబ్బందులు పడుతున్న ఆ విభాగపు సిబ్బంది
- తారాస్థాయికి చేరినా ఆ కామాంధుడి బహిరంగ వసూళ్లు
- ఉన్నతాధికారులు గోప్యంగా విచారిస్తే మణి గుట్టు రట్టు



## రైతులకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం..
### ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

**రైతుల సాగునీటి కలను నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు**

**కాలువ పనులకు 2లక్షల సహాయం అందించిన చల్లా రాజేంద్ర ప్రసాద్**

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం సుబ్బరాయసాగర్ నుండి బొప్పేపల్లి చెరువుకు 0.100 టీ.ఎం.సీ. నీరు కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ. లో భాగంగా జంగిల్ క్లియరెన్స్ మరియు పూడికతీత పనులను నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. కాలువ శుభ్రం చేయించే పనుల కోసం కాంటినెంటల్ కాఫీ సంస్థ ఎండీ చల్లా రాజేంద్ర ప్రసాద్ 2లక్షల రూపాయలు నగదును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సుబ్బరాయ సాగర్ నుండి బొప్పేపల్లి చెరువు వరకు

మిగతా 3లో



## దొడగట్ట చెరువు భద్రమేనా ?

**310 ఎకరాలలో చెరువు విస్తీర్ణం ఉన్న ఇప్పటివరకు మరమ్మతులకు నోచుకోని దుస్థితి**

**ఆయకట్టు రైతులు దాదాపుగా 250 ఎకరాలు పైబడే ఉంటుంది**

**ఇప్పటికే 70% చెరువు నిండిన పరిస్థితి.**

**నూతన సాగునీటి సంఘాలు ఉన్నట్టా లేనట్టా ?**

**అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే రైతులకు ఇబ్బందులే సారు**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట చెరువు మరమ్మత్తులకు మోక్షం ఎన్నడూ అంటూ ఆయకట్ట

మిగతా 4లో

## ప్రమాదంలో నింబగల్లు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక

**సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నిర్వహణపై ఆర్డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణ కరువు**

**జలాశయం (బండల చెరువు) పై చీలిక ఏర్పడి, నెర్రెలు దర్శనమిస్తున్న దృశ్యం**

**ట్యాంకు బండపై ఏపుగా పెరిగిన కంప చెట్లు, రబ్బరు చెట్లు,**

**జలాశయం రక్షణ గోడ లోపల ఊడిపడిన రాళ్లు**


రబ్బరు చెట్లతో దర్శనమిస్తున్న పాత చెరువు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణముతో పాటు మండలంలోని నింబగల్లు, రేణుమాకులపల్లి, వెలిగొండ, బూదగవి, నెరమెట్ల, రాయంపల్లి, వ్యాసాపురం గ్రామ ప్రజల దాహార్తిని తీర్చే నింబగల్లు వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు భద్రత కరువైంది. ట్యాంకుల నిర్వహణ పట్ల అధికారులకు కనీస పర్యవేక్షణ లేకపోవడంతో మూడవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ (బండల చెరువు) బండ దెబ్బతినడంతో ప్రమాదం ఎప్పుడు ముంచుకొస్తుందో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జలాశయం కట్ట చీలి నెర్రెలు ఏర్పడడంతో దాని భద్రత ప్రశ్నార్థకంగా మారింది. అప్పుడప్పుడు కురిసిన భారీ వర్షాలకు బండ్ దెబ్బతినడంతో గతంలో అధికారుల పర్యవేక్షణలో గుత్తేదారులు మరమ్మత్తు పనులు తూతూ మంత్రంగా చేసి గాలికి వదిలేశారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బండల చెరువు సామర్థ్యం 6మీటర్లు కాగా ప్రస్తుతం నీటి పంపింగ్ పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. ముందస్తు చర్యల్లో భాగంగా నీటి పంపిన పనులకు కనీసం 10 రోజుల ముందు జలాశయాల్లో మరమ్మత్తు పనులు చేపట్టాల్సి ఉంది. జలాశయాల్లో శుభ్రత చర్యలు, చిన్నపాటి మరమ్మతు పనులు చేయకుండానే నీటి పంపింగ్ పనులు చేయడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ బండ్ పొడుగునా, ఇరువైపులా కంపచెట్లు, రబ్బరు చెట్లు వేపుగా పెరిగి, జలాశయాల పటిష్టతకు అడ్డంకులుగా మారిన అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు అప్పుడప్పుడు వాటిని తొలగించాలన్న ధ్యాస లేకపోతే ఎలాగని ప్రజలు

మిగతా 4లో



## అర కొర సౌకర్యాలతో అద్దె భవనంలో బీసీ బాలుర వసతి గృహం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇనుముల వారిపల్లిలో దశాబ్దాలుగా బీసీ బాలుర వసతి గృహాన్ని నిర్వహిస్తున్న నేటికీ సొంత భవనం లేకపోవడం, అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనంలో కొనసాగించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు. విద్యా ర్థుల శారీరక, మానసిక వికాసానికి, చదువుపై ఏకాగ్రత నిలపడానికి విశాల మైన, ప్రశాంత వాతావరణము, చదువు కొనడానికి, క్రీడలకు, వ్యాయామానికి, ప్రార్థన కొనసాగించడానికి విశాలమైన ప్రాంతం, విద్యార్థులు ఉండడానికి ప్రత్యేక గదులు కల్పించాల్సి ఉండగా, సుమారు 80 మందికి పైగా విద్యార్థులు వసతి పొందుతున్న ఈ బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థుల కు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయకపో వడంతో, భవనంలో విశాలమైన వరండా వంటి గదులలో విద్యార్థులు తమ పుస్తకాలు, దుస్తులు, నిత్యవసర వస్తు వులను పెట్టెలలో ఉంచుకొని గోడ ప్రక్కన వరుసుగా ఏర్పాటు చేసుకు న్నారు. విద్యార్థులు భోజనం చేయడానికి,

మిగతా 5లో

## బెలుగుప్ప మండలంలో 3 రోజులుగా వర్షం నేలకూలిన మట్టి మిద్దె



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలో మూడు రోజులుగా వర్షం కురిసింది. వర్షం కురవడంతో చెరువులు, వాగులు, వంకలు నీటితో నిండి కలకలాడుతున్నాయి. బెలుగుప్ప వంక పారింది. అలాగే చెరువులు నీటితో నిండింది. కొన్నిపొలాలు నీటి మునిగాయి. మండలంలో మూడు రోజులుగా వర్షం కురవడంతో మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన గంగమ్మ భర్త మల్లికార్జునకు చెందిన మట్టిమిద్దె శనివారం తెల్లవారుజామున వర్షానికి నేల కూలింది. అదృష్టవశాత్తు కొంచెం కొంచెం మట్టి రాలడంతో శబ్దం రాగానే దంపతులు బయటికి రావడం ప్రమాదమే తప్పింది. ఇల్లు కోల్పోవడంతో ఆర్థికంగా నష్టపోయామని అధికారులు సహాయం అందించాలని దంపతులు అధికారులను కోరారు.

## శ్రీ నెట్టికంటుని ఆలయ నూతన ఈఓగా బాధ్యతలు చేపట్టిన యం విజయ రాజు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టిగంటి ఆంజనేయస్వామి దేవస్థాన నూతన ఈఓగా యం. విజయ రాజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వీరిని ముందుగా ఆలయ అనువంశిక ధర్మకర్త కె సుగుణమ్మ, సహాయ కార్యనిర్వహణధికారి, పర్యవేక్షకులు, వేద పండితులు, అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతించడం జరిగినది. శ్రీ స్వామి వారికి పూజలు జరిపించిన అనంతరం, కార్యాలయం నందు కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించడం జరిగినది.

## సమాజక్రాంతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించినట్లు ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ గాయకులు లెనిన్ బాబు తెలిపారు. కుందుర్పి మండల వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ మండలంలో అనేక చోట్ల విలువలబడులు నిర్వహణ కొనసాగిస్తుంది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా విలవబలబడులో చదువుకుంటున్న విద్యార్థులకు పలు రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విలువలబడుల ఉపాధ్యాయులు నింగప్ప, రఘు, హనుమంతరాయుడు, అనిత, కావ్య, లీలావతి, ట్రస్ట్ సభ్యులు సాయి, చరణ్, శ్రీకాంత్, దిలీ ప్పాల్గొన్నారు.

## మారెన్న బ్రదర్ కూతురు వివాహంలో పాల్గొన్న వైసిపి సమన్వయకర్త మెట్టు



కనేకల్లు, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ రూరల్ బ్యాంక్ అధ్యక్షులు మారంపల్లి మారెన్న సోదరుడు రామన్న పుత్రిక వివాహ మాసంలో వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కర్నూలులో తాజ్ ఫంక్షన్ హాల్ నందు కనేకల్ మండల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు మారంపల్లి మారెన్న తమ్ముడు కూతురు సాయి ప్రియాంక వైఫ్ ఆఫ్ విక్రమ్ నూతన దంపతులను ఆశీర్వదించిన రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి మరియు కనేకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, బీసీ విభాగ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చుమర్రి హల్లి నాగరాజు, మారన్న బ్రదర్ రామన్న, వేమన్న తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాస్పత్రుల్లో.. అవినీతి 'శిఖామణి'!

▸▸ మొదటి పేజీ తరువాయి

### జిల్లా కలెక్టర్ సెలవులో.. దృష్టి సారించని ఇంచార్జ్ కలెక్టర్

ఏ మీడియా దృష్టి సారించని, రాయని విషయాన్ని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరుగుతున్న కామాంధుడి లీలలను "నేటి దినపత్రిక సూర్య" జూలై 28న మేలైన కామాందుడు అనే కథనాన్ని ప్రచురించింది. ఈ కథనంలో స్పష్టంగా అర్ధరాత్రి సూపర్ స్పెషాలిటీకి వైద్యం కోసం పోతే వెనకనుండి ఆడ మగ అన్న తేడా లేకుండా ఉడుము పట్టు పట్టిన విషయాన్ని తెలియజేశాము. బాధితులు జిల్లా కలెక్టర్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడం, ఆయన సైతం విచారణకు ఆదేశించి సెలవులో వెళ్లిపోవడంతో విచారణ అటకెక్కి ప్రస్తుత ఇంచార్జ్ కలెక్టర్ ఆ దిశగా దృష్టి సారించకపోవడంతో తమను ఎవరు ఏమి చేయలేరు అన్న ధీమాతో ఆ మేలైనా కామాంధుడు, ఆ కామాంధుడిని కంటికి రెప్పలా కాపాడుతున్న ఆ అవినీతి శిఖామణి అవినీతి అక్రమాలు హద్దు పద్దు లేకుండా పోతున్నాయి. వీరు చెప్పిందేవేదం , చేసిందే శాసనం అనట్లుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వ్యవహారం తయారైందని సమాచారం. ఇప్పటికైనా ఇంచార్జ్ కలెక్టర్ దృష్టి పెట్టి గోప్యంగా విచారిస్తే ఆ అవినీతిమణి గుట్టురట్టు అయ్యే అవకాశాలు ఉన్నాయని,ఆ విభాగంలో పనిచేసే సిబ్బందికి కూడా కాసింత ఉపశమనం కలిగే అవకాశాలు కూడా ఉన్నాయని ధర్మాస్పత్రిలో పనిచేసే ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఈ మేలైనా కామాంధునిపై ఉన్నతంగా ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటే ఆ అవినీతి శిఖా"మణి మొత్తం వ్యవహారం బహిర్గతం అవుతుందని పలువురు ఉద్యోగులు భావిస్తున్నారు.

## జేఎల్ఎం గ్రేడ్-2లకి ఏపీ సెబ్ సర్వీస్ రూల్స్ అమలు చేయాల్సిందే



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న జూనియర్ లైన్మెన్ (జేఎల్ఎం) గ్రేడ్-2లకు నూతన సర్వీసు రద్దు చేసి ఏపీ సెబ్ సర్వీస్ రూల్స్ అమలు అమలు చేయాల్సిందేననీ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ 5 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే మల్లికార్జునరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కళ్యాణదుర్గంలోని అక్కమ్మ గార్ల కొండ గుడి నందు డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే మల్లికార్జునరెడ్డి అనంతపురం జిల్లా కన్వీనర్ వెంకట్ నాయక్ లు మాట్లాడుతూ చాలా కాలంగా విద్యుత్ సంస్థలో జేఎల్ఎం గ్రేడ్-2లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కొరకు అనేక సార్లు విద్యుత్ యాజమాన్యం దృష్టికి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ఎలాంటి ఫలితం లేదన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటులో భాగంగా నియమితులైన జూనియర్ లైన్ గ్రేడ్2లు పూర్తిగా విద్యుత్ సంస్థలలో పనిచేయడం ప్రారంభించినప్పటి నుండి ఎప్పటికప్పుడు వినియోగదారులకు సరైన సేవలు అందుతున్నాయన్నారు. ఎలాంటి అంతరాయం లేని విద్యుత్తును అందించగలుగుతున్నారని వారన్నారు. పగలు రాత్రి అన్న తారతమ్యం లేకుండా పండుగలు, సెలవు అన్న విషయమేత లేకుండా 24 గంటలు కష్టించి పనిచేస్తూ 120 పైబడి ప్రాణాలు కోల్పోగా మరెంతో మంది శరీర భాగాలు కాలిపోవడం, అంగవైకల్యం చెందడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్ల (జేఎల్ఎం గ్రేడ్-2) ల సమస్యలపై అనేక సార్లు అధికారులకు, ప్రభుత్వ పెద్దలకు తెలియజేశామని అయినా ఏమాత్రం ఏఒక్క సమస్యకు కూడా పరిష్కారం చూపలేదన్నారు. విధి లేని పరిస్థితిలో మా న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు కలిసి వచ్చే వారితో ఆందోళన కార్యక్రమాలను నిర్వహించామని వారు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివిజనల్ గౌరవాధ్యక్షులు గోపాల్, ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఇబ్రహీం లు మాట్లాడుతూ విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం జేఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగుల యొక్క సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేకమైన చొరవచూపి నూతన సర్వీస్ రూల్స్ రద్దుచేసి అందరికీ ప్రమోషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. డివిజన్లో ఏ ఒక్క ఉద్యోగికి సమస్య వచ్చిన పరిష్కరించేందుకు ఏఐటియుసి సిద్ధంగా ఉంటుందని ఉద్యోగులకు వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు నరసింహులు, ఏఐటీయూసీ నాయకులు బుడెన్ డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరెడ్డి, శ్రీనివాసులు, కోశాధికారి నాగరాజు, కార్యవర్గ సభ్యులు అమరేష్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## పొలం పనులు చేస్తూ హఠాన్మరణం పొందిన యువరైతు



కుందుర్పి, మేజర్ న్యూస్ : తన పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ యువరైతు బొమ్మలింగప్ప (35) హఠాన్మరణం పొందిన సంఘటన మండల పరిధిలో ఆదివారం చేసుకుంది. మండల పరిధిలోని ఎనుముల దొడ్డి గ్రామంలో రైతు బోయ బొమ్మలింగప్ప తనపొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటుండగా కుప్పకూలిపోవడంతో పక్కనే పనిచేస్తున్న కూలీలు ఆసుపత్రికి తీసుకువచ్చారు. మార్గమధ్యంలో ఆయన మరణించాడు. మృతుడికి భార్య మంజుల, కూతుళ్లు భవిత, భార్గవిలు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న బొమ్మలింగం మరణించడంతో కుటుంబం పరిస్థితి ఇబ్బందిగా మారింది. ప్రభుత్వమే వారిని ఆదుకోవాల్సి ఉంది.

## మండలంలో వరుస దొంగతనాలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్పి మండలంలో వరుస దొంగతనాలు ప్రారంభం కావడంతో పోలీసులకు ఛాలెంజ్ గా మారింది. మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామ శివారులో మారెమ్మ దేవాలయంలో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగిన విషయం తెలిసింది. ఆ దొంగతనంలో మారెమ్మదేవికి సంబంధించిన వెండి, బంగారు ఆభరణాలతో పాటు దాదాపు 50వేలు విలువ చేసే కుండీనగదు దొంగతనం జరిగింది. అది మరవక ముందే మండల పరిధిలోని జంబగుంపల గ్రామంలో శనివారం రాత్రి మౌనిక, ఈరన్న దంపతుల ఇంటిలో మరో దొంగతనం జరిగింది. జంబగుంపల గ్రామానికి చెందిన మౌనిక ఈరన్నలు తమ ఇంట్లో ఉన్న బంగారాన్ని నగదును జాగ్రత్తగా ఉంచుకున్నారు. అత్యవసర నిమిత్తం శనివారం ఉదయం తమ బంధువులు ఊరికి కుటుంబ సభ్యులం దరూ వెళ్ళటాని గుర్తించిన దొంగలు శనివారం రాత్రి ఇంటి తాళాలు బీరువా తాళాలు పగలగొట్టి అందులో ఉన్న రెండు చేతులు కమ్ములు జుంకీలు, అత్యవ సరం కోసం దాచుకున్న రూ.55000ల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం ఇంటికి తాళాలు పగలు ఉండడంతో చుట్టుముట్టు వారు ఈరన్నకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఈరన్న బంగారుతో పాటు తాము దాచుకున్న నగదు కూడా చోరీ అయినట్లు తెలిపారు. ఏది ఏమైనా ఈ మధ్యకాలంలో మండలంలో చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటిపైన పోలీసులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## టీడీపీ సీనియర్ కార్యకర్త మృతి



పామిడి, మేజర్ న్యూస్: మండలంలోని కోనేపల్లికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త చలపతి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. స్థానికుల వివరాల మేరకు... కోనేపల్లి గ్రామానికి చెందిన చలపతి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తుండేవాడన్నారు. అనంతపురం ఆసుపత్రికి వెళ్లాలని ఆదివారం కోనేపల్లి గ్రామం నుంచి బయలుదేరాడన్నారు. మార్గమధ్యంలోకి రాగానే తీవ్ర అస్వస్థతకు గురయ్యాడన్నారు. వెంటనే కుటుంబసభ్యులు పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్య సిబ్బంది పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ టీడీపీ నాయకులు ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవకుమార్, సురేష్రెడ్డి, రామాంజనేయులు నాయక్తో కలిసి మృతదే హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంత్యక్రియలకు రూ. 10వేలు అం దజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం

### పక్షవాతంతో బాధపడుతున్న స్నేహితునికి ఆర్థికసాయం



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న స్నేహితుడు శ్రీధర్ ఇటీవల పక్షవాతం వచ్చి బాధపడుతుండడంతో పూర్వ విద్యార్థులు ఆర్థికసాయం అందజేసి తమ ఔదార్యం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993-1994 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన వారిలో రాంపూరే శ్రీధర్ ఒకరు. శ్రీధర్ ఇటీవల పక్షవాతం సోకడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న నాటి తోటి విద్యార్థులు తమ ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.22వేల నగదును అందజేశారు. అధైర్య పడవద్దని మనోధైర్యంతో ఉండాలని, అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా పి.ఆర్. మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని మండలపరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఆదివారం ఏపీ పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన గుమ్మగట్ట మండల విద్యాధికారి సోమశేఖర్ తెలిపారు. రాయదుర్గం ట్రెజరీ విభాగంలోని రాయదుర్గం, గుమ్మగట్ట, డి.హీరేహాళ్ మండలాలకు చెందిన మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ మొదలుకొని సూపరింటిండెంట్ వరకు ఉద్యోగులు ఈ సంఘంలో ఉంటారని ఆయన తెలిపారు. ఉదయం 11 గంటలకు రాయదుర్గం తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించగా అన్ని విభాగాలకు ఒక్కో నామినేషన్ మాత్రమే వేయగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించామన్నారు. పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీలో అధ్యక్షులుగా గుమ్మగట్ట మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) సీనియర్ అసిస్టెంట్ జి. ధనుంజయ, ప్రధాన కార్యదర్శిగా రాయదుర్గం ఎంపీపీ సీనియర్ సహాయకులు పి. మహేశ,



ఉపాధ్యక్షులుగా డి.హీరేహాళ్ ఎంపీపీ జూనియర్ సహాయకులు బి.నారాయణ స్వామి, సంయుక్త కార్యదర్శిగా రాయదుర్గం ఎంపీపీ జూనియర్ సహాయకులు కె.శ్రీదేవి, కోశాధికారిగా రాయదుర్గం ఎంపీపీ టైపిస్ట్ కె. కమలాక్షి, జిల్లా కౌన్సిలర్ 1గా రాయదుర్గం మండలపరిషత్ పరిపాలనాధికారి బి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ 2గా డి.హీరేహాళ్ జడ్పీహెచ్ఎస్ రికార్డ్ అసిస్టెంట్ అనిల్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణలో జిల్లా పరిషత్ యూనిట్ కార్యవర్గ సభ్యులు కె. మల్లికార్జున, లెక్కల శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, జి.రామకిషోర్, ఎన్. హరిబాబు, ఎస్.అల్లాబకాష్ తో పాటు ఆయా మండలాల మండలపరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతులకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం..

▸ మొదటి పేజీ తరువాయి

సాగునీటి ని సరఫరా చేసే కాలువ విస్తీర్ణం వెడల్పుగా చేస్తూ, కాలువలో సంవత్సరాలుగా పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, కంపచెట్లు తొలగిస్తూ జంగిల్ క్లీరెన్సు పనులు,కాలువ సాగునీటి పారుదలకు ప్రధాన అడ్డంకిగా ఉన్న బండ రాళ్ళ, వ్యర్థాల తొలగింపు చేసి, మరమ్మతులు చేపడుతున్నట్లు తెలియజేశారు. చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.పంటలు పుష్కలంగా పండి, రైతులు ఆనందంగా వుండాల ని అదే ముఖ్యమంత్రి చంద్రన్న సంకల్పమని ఎమ్మెల్యే తెలిపారు. 20 ఏళ్లు తర్వాత బొప్పేపల్లి చెరువుకు సాగునీరు 0.100 టి.యం.సి. కేటాయింపు చేయాలని ఆకాంక్షించిన రైతుల కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఇర్రిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి నియోజకవర్గ రైతుల తరపున ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



బొప్పేపల్లి రైతులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు కోరిన ఇది మంచి ప్రభు త్వం అని తెలుపుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి రామానాయుడు లకు అలాగే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, 20 సంవత్సరాల తర్వాత బొప్పేపల్లి చెరువుకి 0.100 టి.యం.సి. సాగునీటి విడుదల కు కృషి చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యేకి వారు కృతజ్ఞతలు తెలిపారు. జంగిల్ క్లియరెన్స్ మరియు పూడికతీత పనులను తన వంతు సహాయంగా రెండు లక్షల రూపాయలను అందజేసిన కాంటినెంటల్ కాఫీ సంస్థ ఎండీ చల్లా రాజేంద్ర ప్రసాద్ కి ధన్యవాదాలు తెలుపుతూ ఆ నగదు సహాయాన్ని రైతులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చేతుల మీదుగా అందజేశారు.

## వైద్య ఆరోగ్య శాఖలో శ్రీరాములు సేవలు అభినందనీయం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైద్య ఆరోగ్య శాఖలో మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ( ఎంపిహెచ్ఓ) చిన్నోళ్ళ శ్రీరాములు సేవలు అభినందనీయమని వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని జె ఎస్ పి ఫంక్షన్ హాల్ లో శ్రీరాములు పదవీ విరమణ ఆత్మీయ అభినందన సభ జరిగింది. సభను ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాధర్ సమన్వయం చేయగా డాక్టర్ అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శ్రీరాములు 33 ఏళ్లపాటు వైద్య ఆరోగ్య శాఖలో వివిధ హోదాల్లో గ్రామీణ పేద ప్రజలకు సేవలు అందించి పదవీ విరమణ పొందడం పట్ల ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవల్ని గుర్తిస్తూ గతంలో జిల్లా ప్రభుత్వ సేవా అవార్డు కూడా దక్కిందని అన్నారు. ఉద్యోగం నిర్వర్తించే గ్రామీణ ప్రాంతంలోనే కాపురం ఉంటూ, గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. ఉద్యోగ పరంగానే కాక ఉద్యోగ సంఘం నేతగా ఎన్జీవో సంఘంలో ఉరవకొండ యూనిట్ కు అధ్యక్షునిగా, ఎంఈఎఫ్ జిల్లా



గౌరవాధ్యక్షులు గా సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి ఐఓ డాక్టర్ యుగంధర్ , డాక్టర్ గంగాధర్ రెడ్డి , డాక్టర్ నారాయణస్వామి , డాక్టర్ సంధ్య , డాకర్ మనోజ్ , ఎన్జి జీవో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ , ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బందారు శంకర్ , ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర మోహన్ , నగర అధ్యక్షులు మనోహర్ రెడ్డి , ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నేత శ్రీధర్ , నేతలు అతావుల్లా , ఎంఈఎఫ్ నేతలు సాకే అమర్ నాథ్ , పీకే గంగరాజు , హనుమంత రావు , మన్నెపాకుల రమేష్ , మిద్దె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## దోణ తిమ్మరాయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

కళ్యాణదుర్గం టౌన్, మెజర్ న్యూస్ : రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు కాపు భారతి దొన తిమ్మప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ప్రతి గడపకు కేంద్రం నుండి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. సకాలంలో వర్షాలు కురిసి, రైతులకు పంటలు బాగా పండాలని ఆయన ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తాదులకు కాపు రామచంద్రారెడ్డి దంపతులు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



## ఓవరాక్షన్ చేస్తే తాటతీస్తా.

### రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

### ఇచ్చిన వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని వన్ టౌన్ పరిధిలో చార్జీ తీసుకున్న రోజే వన్ టౌన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ లను పిలిపించి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు, సిఐ వెంకటేశ్వర్లు. తాము రౌడీ షీటర్ల వి్రవీగితే కఠిన చర్యలు తప్పవని ఆదేశాలు జారీ చేశారు. తమ రౌడీ షీటర్ల మని పంచాయతీలు చేస్తే , జిల్లా బహిష్కరణ కేసులు నమోదు చేస్తాను అని హెచ్చరికలు జారీ చేశారు, వడ్డీ వ్యాపారాలు ఎవరైనా బాధితులను వడ్డీని నెపంతో, చక్రవడ్డీ 10 రూపాయల వడ్డీ అధిక వడ్డీలు కట్టాలని వేధిస్తే కఠిన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు. ఎవరైనా బాధితులు, భయపడకుండా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి వచ్చి తనకి ఫిర్యాదు చేయాలని, పూర్తి న్యాయం చేస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు.




## కురుగుంటలో వాటర్ ట్యాంకర్ గుద్ది

### వీరారెడ్డి (70)అక్కడికక్కడే మృతి.

### రూరల్ పోలీసుల కేసు నమోదు విచారణ.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని కొరుగుంటలో నివాసం ఉంటున్న వీరారెడ్డి తన స్నేహితుడు ఓబులేష్ తో కలిసి టీ తాగడానికి తన బైక్ పై వెళుతూ ఉండగా ఎదురుగా వస్తున్న వాటర్ ట్యాంకు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో వీరారెడ్డికి తీవ్ర గాయాల అక్కడికక్కడే చనిపోయాడు హాస్పిటల్ కి తీసుకెళ్లగా ఆసుపత్రిలో చనిపోయినట్లు నిర్ధారించారు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు బాడిని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు

## యాడికి శివార్లలో డ్రోన్ కెమెరాలతో నిఘా



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ .జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని యాడికిలోని వెంగమనాయుడు కాలనీలో నిన్నటి దినం సాయంత్రం డ్రోన్ కెమెరాలతో నిఘా వేశారు పోలీసులు నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్లు ఎగురవేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టిన ఆయా పోలీసులు ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, గంజాయి సేవించడం...పేకాట, ఈవిటీజింగ్, చైన్ స్నాచింగ్ తదితర నేరాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టినట్లు ప్రకటనలో తెలియజేశారు పోలీసులు.

## 17 ఏళ్ల బాలుడు అదృశ్యం



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం శిరిగేదొడ్డి గ్రామానికి చెందిన కైలాస్ (17) అదృశ్య మయ్యాడు. శనివారం రాయదుర్గం మల్లాపురం సమీపంలో ఉన్న నరసింహస్వామి కొండకు దైవదర్శనానికి వెళ్లి తిరిగి రాలేదు. తన బైక్, చెప్పులు గుడివద్దే వదిలేసి వెళ్లాడు. కుటుంబ సభ్యులు నిన్నటి నుంచి ఎంతవెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించారు. ఆచూకీ తెలిస్తే 95506 39227 నంబర్కు ఫోన్ చేసి తెలపాలని విజ్ఞప్తిచేశారు

## అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టివేత

రాప్తాడు మేజర్ న్యూస్ : అనంతపురం నుండి అక్రమంగా తరలిస్తున్న గోవులను రాప్తాడు జాతీయ రహదారిపై పట్టుకొని కూడేరు గోశాలకు తరలించామని సీఐ శ్రీహర్ష ఆదివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం మార్కెట్ నుండి ఆదివారం జాతీయ రహదారిపై అక్రమంగా గోవులను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో జాతీయ రహదారిపై తమ సిబ్బందితో తనిఖీ నిర్వహించి గోవులను తరలిస్తున్న ఐచర్ వాహనాన్ని పట్టుకున్నామని తెలిపారు. ఐచర్ వాహనంలో ఏడు గోవులను తరలిస్తున్నట్లు గుర్తించి వాటిని కూడేరు మండలంలోని గోశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు అక్రమంగా గోవులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు .




## పెన్షనర్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో రూ.10లక్షలతో పునః నిర్మించిన పెన్షనర్ భవనాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెన్షనర్లకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయనను జిల్లా పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు బి. పెద్దన్నగౌడ్, రాయదుర్గం పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రామాంజినేయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడ్డిపుడి మహబాబ్ భాషా, నల్లపూల వెంకటేశులు, పొరాళు పురుషోత్తం, కేడిమి తిప్పేస్వామి, జయంతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న 675 మెట్రిక్ టన్నుల ఎరువులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మహధన్ కంపెనీ కి చెందిన పొటాష్ ఎరువు ఆదివారం జిల్లాలో ప్రైవేటు డీలర్లకు 675 మెట్రిక్ టన్నులు వచ్చిందని ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు. నగర శివారులోని రైల్వే వేగన్లలో వచ్చిన ఎరువును ఏడిఏ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల ఖరీఫ్ లో రైతులు సాగుచేసిన పంటలకు అవసరమైన యూరియా, ఎరువులు కొరత లేకుండా అన్ని ప్రైవేట్ ఫర్టిలైజర్స్, డీలర్లు, రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు.







## ప్రమాదంలో నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంక్

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలాశయం రక్షణ గోడల రాళ్లు ఊడి కింద పడి దర్శనమిస్తున్నా కనీసం వాటిని సరిపెట్టే ప్రయత్నం చేయకపోవడం అధికారులు నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక రాయపల్లి చెరువు లీకేజీ కారణంగా పంపింగ్ నోచకోక నీటిని ఎక్కువ కాలం నిలువ ఉంచుకునే పరిస్థితి దాదాపుగా కనుమరుగయింది. ఇప్పటికైనా అధికారులు సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ట్యాంక్ బండ్ పై కంప చెట్లు, రబ్బరు చెట్లు వేపుగా పెరగకుండా ఎప్పటికప్పుడు తొలగింపు పనులు చేపట్టాలని, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల పటిష్టతపై కనీస పర్యవేక్షణ కలిగి ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు.




## దొడగట్ట చెరువు భద్రమేనా ?

▸▸ మొదటి పేజీ తరువాయి

రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... వివరాలు ఇలా ఉన్నాయి.. అనంతపురం జిల్లా డి. హీరేహాళ్ మండలంలోని దొడగట్ట చెరువు మరమ్మతులకు నోచుకోని దుస్థితి నెలకొంది.. చెరువుకట్ట విస్తీర్ణం దాదాపు 310 ఎకరాలు ఉండగా ఆయకట్ట కింద రైతులు 250 ఎకరాలు పైగా ఉంటుంది.. ఈ నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు 70% మేర నిండింది.. ఈ క్రమంలోనే చెరువు కట్టపై కంప చెట్లు, అక్కడక్కడ రంధ్రాల పడ్డాయి.. చెరువుకు తూము వెంబడే ఆయకట్టు రైతులకు వెళ్లే క్రమంలో ఫీడర్ కాలువలు పెద్ద ఎత్తున మట్టితో పేరుకుపోవడం, పగుళ్లు ఏర్పడితే మరమ్మత్తులు చేయనంతగా కంపచెట్లు పెరిగిపోవడంతో చెరువులో వచ్చిన నీరు వృధా అవుతున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా చెరువు సంఘం నూతన కమిటీలను నియమించి దాదాపు 8 నెలలు గడుస్తున్నా మరమ్మతు పనులకు నోచుకోలేని పరిస్థితి ఏర్పడింది.. చెరువు సంఘం ఉన్నట్ల లేనట్లా? అంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఫీడర్ కు వెళ్లే



కాలువలు కూడ మరమ్మతులు చేయకపోతే నీరుని ఎలా వాడుకోవాలంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. చెరువు సంఘాలను నియమించినప్పటికీ క్షేత్రస్థాయిలో వారి పని విధానాలను నిర్ణయించకపోవడం, పదవి ఉందమ్మా అంటే ఉండు అన్నట్లు చందంగా చెరువు సంఘం , బీసి మెంబర్ల దుస్థితి ఉంది. సాగునీటి సంబంధించిన అధికారులు క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రము ఉండడంతో, చెరువులు కు మోక్షం ఎన్నడూ అంటూ రైతులు దిగులుగా ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువును పరిశీలించి, మరమ్మతులు చేయించి, ఆయకట్టు రైతులు యొక్క పంట పొలాలను కాపాడాలని రైతన్నలు వేడుకుంటున్నారు...

# నగరంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

### జాతీయ జెండాలతో ర్యాలీలో పాల్గొన్న బిజెపి నాయకులు, జాతీయ వాదులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కృష్ణ కళామందిర్ నుంచి సప్తగిరి సర్కిల్లోని జాతీయ జెండా వరకు జరిగిన ర్యాలీలో బిజెపి నాయకులు, జాతీయ వాదులు జాతీయ జెండాను చేతబూని నినాదాలు చేసుకుంటూ ర్యాలీలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగాబిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, సందిరెడ్డి శ్రీనివాసులు, సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఎస్ ఏ కోరి, చిరంజీవి రెడ్డి, కాపు రామచంద్రా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పురస్కరించుకొని గత సంవత్సరం మన దేశంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని, అదే ఉత్సాహంతో ఈ ఏడాది ప్రధాని నరేంద్ర మోడీ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అనేక కార్యక్రమాలకు పిలుపునిచ్చారన్నారు. ముఖ్యంగా దేశ ప్రజలు స్వాతంత్ర దినోత్సవాన్ని ఒక పండుగలాగా చేయాలని వారు పిలిపించారన్నారు. స్వాతంత్ర దినోత్సవం



రోజున ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పై జాతీయ జెండాను ఆవిష్కరించి కుటుంబ సభ్యులతో స్వాతంత్ర దినోత్సవం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, అనేకమంది విద్యార్థి విద్యార్థినులు, బిజెపి జిల్లా నాయకులు అశోక్ రెడ్డి, పైలా నరసింహయ్య ,ఈశ్వర్,నాగరాజు, అంజనేయులు,రాజేష్, ఆనంద్, లక్ష్మయ్య, చక్రధర్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగం నాయకుడు గణేష్ , మారుతి, అయ్యన్న, కాటమయ్య, సాయి వివేక్,రవి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టడం సరికాదు

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బీసీ కులాల మధ్య మంత్రి నారా లోకేష్ చిచ్చుపెట్టేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడిన తీరు సరికాదని, పద్మశాలి సోదరులకు రెండు కుల వృత్తులు ఉంటాయని, ఒకటి చేనేత.. రెండోది స్వర్ణకార వృత్తి అని పేర్కొనడం సబబు కాదన్నారు. స్వర్ణకార వృత్తి కేవలం విశ్వబ్రాహ్మణులకు మాత్రమే సొంతమన్నారు. మంగళగిరిలోని చేనేతల అభివృద్ధి కోసం ఆయన తీసుకునే నిర్ణయాలను తాము స్వాగతిస్తామని, కానీ మా చేతివృత్తి అయిన స్వర్ణకార వృత్తిని వారికి అంటగట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ దేశ సంస్కృతి, సాంప్రదాయాలతో పరిఢవిల్లడానికి మూలమైన విశ్వబ్రాహ్మణుల మనోభావాలతో ఆడుకోవద్దన్నారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి స్వర్ణవృత్తి మాదేనని, ఆ గౌరవం కూడా తమదేనని విన్నవించిన విషయాన్ని గుర్తు చేశారు. కేవలం తమ స్వార్థ రాజకీయ ఉనికి కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కుల వృత్తి గురించి మాట్లాడే హక్కు మంత్రి లోకేష్‌కు లేదన్నారు. విశ్వబ్రాహ్మణుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా మంత్రి లోకేష్ మాట్లాడిన తీరును తాము ఖండిస్తున్నామన్నారు. వెంటనే విశ్వబ్రాహ్మణులకు మంత్రి నారా లోకేష్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



## ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల పరిధిలోని కె.కె.అగ్రహారం గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ కాలవ శ్రీనివాసులు తో కలిసి, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని వాల్మీకి గారి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి గారి బోధనలు మానవాళికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. వాల్మీకి మహర్షి గారి జీవితం ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, పసుపుల శ్రీరామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, టిడిపి నాయకులు రాము,పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు, సీఐ పుల్లయ్య పర్యవేక్షించారు.



## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి మంగళగిరి హారం,భావనారాయణుడు నేత మగ్గం నేస్తున్న చిత్రపటాన్ని అందించి ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోతుల మంజునాథ్,పోతుల కుల్వంత్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్

# ఆశలే లక్ష్యంగా జనసేన శ్రేణులు

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి**

**జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్**

**కదిరి, మేజర్ న్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదే శాల మేరకు ఆదివారం కదిరి రోడ్లు భవనాల అతిథి గృహం నందు పట్టణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.కదిరి పట్టణంలో జనసేన పార్టీ కోసం , పార్టీ బలోపేతం కోసం మునిసిపాలిటీ లోని 36 వార్డులలో పార్టీ బలోపేతం కోసం శ్రమించే చురుకైన 5 లేదా 6 మంది కార్య కర్తల పేర్లు పార్టీ ఆఫీ సుకు పంపుట కొరకు తర్వాత ప్రతి వార్డుకూ 20 మందితో కలిపి ఒక కమిటీ వేసి రాబో యే స్థానిక సంస్థల, మునిసిపల్ ఎన్ని కలకు సమాయత్తం అవ్వాలన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణం గా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల ను, అభివృద్ధిని ప్రజల్లోకి మరింత చేరువ చేస్తూ ఇది మంచి ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం అనే విధంగా గ్రామస్థా యిలో, పట్టణ స్థాయి లో జనసేన క్యాడర్ బలోపేతం కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు జనసేన



పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్ సూచించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కాయల చలపతి , ఉపాధ్యక్షులు లక్ష్మణ కుటాల,ప్రధాన కార్య దర్శులు కిన్నెర మహేష్ ,అంజిబాబు, గుంతా ప్రతాప్, కార్య దర్శులు లోకేష్ , ఇనోద్దీన్, రాజేంద్ర ప్రసాద్, హరీష్ వాల్మీకి, గంగరాజు, రాజా రామ్, రాజా, చంద్రశేఖర్, ఐటి కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్,నాయకులు చిన్నప రెడ్డి, మనోహర్, కాకర్ల రామచంద్ర, తుమ్మల రవి,సోము, సాయిప్రియ, జయశ్రీ, చక్రి,కిషోర్, పవన్, హరిబాబు, చంద్రశేఖర్,సలీం, బాబ్జాన్, బాలు,శి వ కుమార్, మహేష్, సుదర్శన్, నరసిం హులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## అమరాపురం చెరువు వంక

# కంఠం (కబ్జా) గోవింద!

**అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలా బరితెగించారు**

**అధికారుల మింగల్ ఉందో లేదో వేచి చూడాలి**

**ఇప్పటికే బస్టాండ్ ప్రాంగణంలో విపరీత ట్రాఫిక్ ఉన్న సంగతి తెలిసిందే**






**అమరాపురం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో భాగంగా పట్టణ అభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల నాయకత్వంలో నియోజకవర్గంలోనే స్వల్ప కాలంలో అతివేగంగా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్న అమరాపురం పట్టణం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ పరిసర ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న చెరువు వంక పోవు స్థలం (కంఠం) ఆనుకుని ఉన్న కంఠంలో చిరు కిరు వ్యాపారస్తులు గా బంకులు మాదిరిగా ఏర్పాటు చేసుకోవడం అలానే తదనంతరం రోజులు గడుస్తూ ఉన్న కొద్దీ ఇటు ఆర్ అండ్ బి రోడ్డుకు ఆనుకొని ముందుకు రావడమే కాకుండా వెనక్కి వంకలోకి ఇనుప రాడ్లతో పెద్దపెద్ద బంకులు ఏర్పాటు చేసుకోవడానికి రాడ్లతో రూములను ఏర్పాటు చేసుకొని ఆక్రమణకు పెద్ద ఎత్తున కబ్జాకు గురి అవుతున్న సంగతి కళ్ళకు కట్టినట్టు కనిపిస్తూ ఉన్న స్థానిక అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ కబ్జాకు అధికారుల మింగాల్ కావడం ఉందో లేదో తెలియక, కేవలం మమ్మల్ని ఎవరు అడుగుతారో చూద్దాం అనే ధోరణిలో కబ్జాదారులు అటువంకను ఇటు ఆర్ అండ్ బి రోడ్డుకు ఆనుకుని ముందుకు రావడం బస్టాండ్ ఆవరణలో తీవ్ర ట్రాఫిక్ కు అంతరాయం కలగడం కళ్ళకు కన్నెదుటి కనిపిస్తున్న రాజకీయ నాయకుల పేర్లు చెప్పుకొని, మేము అడిగినము నాయకులతో మాట్లాడినాము అనే ధోరణిలో నిర్వాహకులు అమరాపురం పెద్ద చెరువు వంక కంఠంలో ఆక్రమించుకోవడం కళ్లెదుటే కనిపిస్తున్న చర్యలు చేపట్టే అధికారులే కరువయ్యారు. ఈ విషయంపై అధికారులు తగు చర్యలు చేపట్టి అమరాపురం టౌన్ అభివృద్ధికి తోడ్పడాలని సూచిస్తున్నాము. అమరాపురం చెరువు వంక కంఠం ఆనుకొని టౌన్ మొత్తం కబ్జాకు గురైనట్లు కనబడుతున్న అధికారులు కానీ నాయకులకు గాని స్పందించిన పాపాన పోలేదు. ఈ విషయంలో అధికారులు మింగల్ అయినారో లేదో అనే ధోరణిలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



# అర కొర సౌకర్యాలతో

# అద్దె భవనంలో బీసీ బాలుర వసతి గృహం

▸▸ మొదటి పేజీ తరువాయి



చదువుకొనడానికి ప్రత్యేక గదులు లేకపో వడంతో వారు నివసిస్తున్న వరండా వంటి గదులలో భోజనం చేయడం చదువుకోవడం కొనసాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఒక చిన్న గదిలో వంట తయారు చేయడానికి, పాత్రలు తోమడా నికి, వంట సామాగ్రి నిలువ ఉంచ డానికి వినియోగిం చడంతో అక్కడ అపరిశుభ్రత నెలకొని ఉంది. దశాబ్దాలుగా వసతి గృహం నిర్వ హిస్తున్న ఈ భవనా నికి నేటికీ వసతి గృహం అని తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయకపోవడం, వసతి గృహ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్య మంత్రి, విద్యాశాఖ మంత్రి, జాతీయ నాయ కుల చిత్రప టాలు ఏర్పాటు చేయ కపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇప్ప టికైనా అధికా రులు విభవనాన్ని వసతి గృహ ములా గుర్తించ డానికి ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేయించాలని, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి తదిత జాతీయ నాయకుల చిత్రపటాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ప్రజలు కోరారు. వసతి గృహ అతనికి వచ్చే అధికారులు సైతం వీటిని గుర్తించకపోవడం దారుణమని వారన్నారు. సత్వరమే ఈ భవనానికి వసతి గృహం అని బోర్డు రాయించాలని, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలు ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన లోటస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



**హిందూపూర్ అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నుండి కర్ణాటక రాష్ట్రం గౌరీబిదనూర్ లో జరిగిన 7 వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 జపాన్ కరాటే షోటోకాన్ అకాడమీ, వారు నిర్వహించిన పోటీలలో శ్రీ సత్యసాయి జిల్లా కొట్నూరు లోటస్ పబ్లిక్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ఈ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి గర్వించదగ్గ ఫలితాలను సాధించారు. బాలురు యుగేష్, లిఖిత్,అనూష్, సుశాంత్ బాలికలు జీవిత, మేఘన, తన్విత రెడ్డి, లీలాశ్రీ లు బంగారు పతకం, కాంస్య పతకాలు సాధించారు విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ సూర్య నారాయణ, పాఠశాల యాజమాన్యం సిబ్బంది అభినందించారు.

# 1647.3 అడుగుల నుంచి బిటిపి ప్రాజెక్ట్‌లో ఉరకలేస్తున్న నీరు

**బీటిపి లో పెరుగుతున్న నీటిమట్టం**



గుమ్మగట్ట,మేజర్ న్యూస్ : కర్ణాటకలో కురిసిన భారీ వర్షాల కారణంగా గుమ్మగట్ట మండలం భైరవానితిప్ప ప్రాజెక్టుకు వరద ప్రవాహం భారీగా వచ్చి చేరుతోంది. కర్నాటకలోని పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు వరదనీరు రిజర్వాయర్లోకి వచ్చి చేరుతోంది. ఆదివారం 2588 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతున్నట్లు రిజర్వాయర్ ఏఈ హరీశ్ తెలిపారు. పూర్తి స్థాయి నీటిమట్టం 1655 అడుగులు కాగా.. ప్రస్తుతం 1647.3 అడుగులు , మేరకు నీరు చేరిందని జలవనరుల శాఖ ఏఈ హరీశ్ తెలిపారు.ఆయకట్టు నీటిమట్టం పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# అంబులెన్స్‌కి సైడ్ ఇవ్వని ఆటో డ్రైవర్లు

**పరిగి మేజర్ న్యూస్:** ఒక మనిషి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం మానవత్వం. చావు బతుకుల మధ్య ఆసుపత్రికి వెళుతున్న అంబులెన్స్‌కు దారివ్వడం మనిషి బాధ్యత. అలా చేస్తే.. అంబులెన్స్ సమయానికి ఆస్పత్రికి వెళ్లి ఓ ప్రాణం నిలబడుతుంది. అందుకే సామాన్య జనం మాత్రమే కాదు సెలబ్రిటీలు ప్రొటోకాల్ ఉన్న పొలిటిషన్స్ సైతం అంబులెన్స్ వెళ్తుంటే తమ వాహనాలను సైడ్‌కి తీస్తుంటారు. అయితే పరిగి కెనరా బ్యాంక్ దగ్గర ఆటో స్టాండ్ లో కొంతమంది డ్రైవర్లు నిర్లక్ష్యంగా అంబులెన్స్‌కు కావాలనే సైడ్ ఇవ్వలేదు. మండలానికి చెందిన జంగాలపల్లి గ్రామంలో గర్భవతిని ప్రసవం కోసం ఆదివారం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అత్యవసరంగా వెళ్తున్న అంబులెన్స్ డ్రైవర్ సైరన్‌తో పాటు హారన్ మోగిస్తున్నా ముందున్న ఆటో డ్రైవర్ సైడ్ ఇవ్వలేదు. చాలా సేపటి వరకూ కారు వెనకాలే అంబులెన్స్ వెళ్లాల్సి వచ్చింది. అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించే ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని అంబులెన్స్ సిబ్బంది, మండల కేంద్రంలోని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఉత్కంఠగా కొన సాగిన క్రీడా పోటీలు



**కదిరి, మేజర్ న్యూస్ :** ఉత్కంఠ గా డిగ్రీ కళాశాల మైదానం నం దు జరిగిన క్రికెట్ పోటీలు చాలా ఉత్కంఠగా జరిగాయి. మొదట బ్యాటింగ్ చేసిన కోచింగ్ క్యాంపు స్టార్స్ జట్టు నిర్ణీత 30 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 125 పరుగులు చేశారు. నరసింహా 40 సారథి నందకిషోర్ 52 రాణించారు. బౌలర్లు బాదల్, యుక్తి, సంతోష్ చెరో రెండు వికెట్లు తీశారు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన రైజింగ్ స్టార్స్ జట్టు చివరి వరకు పోరాడి 9 వికెట్లు కోల్పోయి గెలుపును అందుకున్నారు.సాయి కుమార్ 33 సంతోష్ 72 పరుగులు చేశారు. షారుఖ్, నందు చెరో రెండు, జితేంద్ర, ఫర్హాన్, గిరి చెరో వికెట్ తీశారు. ఈ పోటీలను డిగ్రీ కళాశాల లెక్చరర్ లక్ష్మి రెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోచ్ నజీర్ పాల్గొన్నారు.

# తిరంగా యాత్ర ర్యాలీ



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఓబులదేవర చెరువు మండల అధ్య క్షుడు వీరాంజనే యులు అధ్యక్షతన ఆదివారం జాతీయ జెండా తిరంగా యాత్ర (జాతీయ జెండాలతో) బిఎస్ఎన్ఎల్ టవర్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలని వందేమాతరం అని భారత్ మాతాకీ జై అని నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ ర్యాలీలో మండల ఇన్చార్జ్ భాస్కర్ నాయక్, కో ఇంచార్జ నరేష్ , సీనియర్ నాయకులు ఆకుతోటపల్లి కిష్టప్ప, సున్నంపల్లి రంగా రెడ్డి , రాజశేఖర్, ఆర్.ఎం.పి హరికృష్ణ, బి అస్వర్తప్ప నాగప్ప, శశి నాయక్,సీనా నాయక్, ఆర్ఎస్ఎస్ నాయకులు నాగేశ్వ రయ్య, దేరంగుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మలక వేముల క్రాస్ సమీపాన గల రైల్వే గేట్ నుండి ఎస్సీ కాలనీ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. రైల్వే గేట్ సమీపము నుండి ఎస్సీ కాలనీ మధ్య గల దారిలో వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, వృద్ధులు, మహిళలు, చిన్నా రులు చీకటి పడగానే బయటకు రావడానికి భయపడుతున్నారన్నారు. కాలనీవాసుల భద్రత, సౌకర్యాలు నిమిత్తం రైల్వే గేట్ నుండి, ఎస్సీ కాలనీ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు.ట

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**34మందికి 20లక్షలు మంజూరు**

**వెంకటాపురంలో శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ పెద్దమ్మ అమ్మవారి ఆలయాల నిర్మాణానికి భూమి పూజ**

**ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తో కలిసి ఆలయాలకు భూమి పూజ**



**రామగిరి మేజర్ న్యూస్** రాప్తాడు నియోజకవర్గంలో 34 మందికి 20 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మొత్తం 13 మందికి 6లక్షల 40వేల రూపాయలు మంజూరైంది. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది ఆరోగ్యశ్రీ వర్తించక ప్రైవేట్ ఆసుపత్రిల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటున్నారన్నారు. ఇలాంటి వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం ఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో చాలామందికి ఈ విధంగా సాయం అందిందన్నారు. పేదల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం డబ్బు చూడటం లేదని.. కష్టం ఉందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఆయనకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే ముఖ్య లక్ష్యం

**– రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యము అని అధ్యక్షులు నాగభూషణ, కోశాధికారి నరేందర్ రెడ్డి, కార్యదర్శి విజయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉచిత కంటి ఆపరేషన్ వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి – బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ – శ్రీ సత్య సాయి జిల్లా సహకారంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి కేశమ్మ, కీర్తిశేషులు దాసరి పెద్ద వెంకటేశులు జ్ఞాపకార్థం వీరి కోడలు, కుమారుడు దాసరి రమాదేవి డివి. వెంకటేశులు (చిట్టి) అండ్ సన్స్ వారు నిర్వహించడం పట్ల వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. క్యాంపు చైర్మన్గా రాష్ట్ర బీసీ సంక్షేమ అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ వ్యవహరించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 135 మంది కంటి రోగులు పాల్గొనగా, వారందరికీ డాక్టర్ మనీషా చేత వైద్య పరీక్షలు నిర్వహించగా 105మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. వీరందరికీ కూడా బెంగుళూరు శంకరా కంటి ఆసుపత్రిలో ఉచిత వశతి, ఉచిత భోజనం, ఉచిత ఆపరేషన్, ఉచిత అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. శిబిర దాతలు డివి. వెంకటేశులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ కొన్ని సంవత్సరాలుగా వేలాదిమందికి కంటి చూపులను కలిగించిందని, ముఖ్యంగా పేదలకు సేవ చేయుటలో రోటరీ క్లబ్ ఎంతో మంచి గుర్తింపు పొందడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం రోటరీ క్లబ్ వారు, శంకర కంటి ఆసుపత్రి వైద్యులు కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం శిబిర దాతలను, శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ మనీషా ఆసుపత్రి మేనేజర్ శివప్రకాష్ లను రోటరీ క్లబ్ వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్రశాల ప్రసన్నకుమార్, సుదర్శన్ గుప్తా, రత్న శేఖర్ రెడ్డి, రమేష్ బాబు, రామకృష్ణ, కొండయ్య, రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు, మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి, జయసింహా, బందారు వెంకటాచలం, గట్టు హరినాథ్, డాక్టర్ నరసింహులు, శంకరా కంటి ఆసుపత్రి మేనేజర్ శివ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరమునకు విశేష స్పందన

**- బీరే కుటుంబ సభ్యులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సంజయ్ నగర్ లో కీర్తిశేషులు బీరే ఎర్రన్న జ్ఞాపకార్థం (మూడవ వర్ధంతి సందర్భంగా) వీరే కుటుంబ సభ్యులు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని బీరే ఎర్రి స్వామి, బీరే తాతయ్య, బీర్ కేశవ, బీరే రామాంజనేయులు, బీరే నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తండ్రి అయిన కీర్తిశేషులు వీరే ఎర్రన్న జ్ఞాపకార్థం మూడవ వర్ధంతిని పురస్కరించుకొని ఈ మెగా బ్లడ్ క్యాంపును నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. మొత్తం 42మంది రక్త దానమును ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ రక్తాన్ని అనంతపురంలోని శ్రీనీత బ్లడ్ బ్యాంక్ వారికి ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని ఇందిరా నగర్ మాల ధారణ చౌడేశ్వరి దేవి భజన మండలి వారిచే దైవ సంకీర్తనలు, దేవుని పాటలు, అన్నమాచార్య సంకీర్తనలు కూడా నిర్వహించామని తెలిపారు. తదుపరి రక్త దానం చేసిన వారందరికీ కూడా ప్రశంసా పత్రాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. తదుపరి వేలాది మందికి అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని కలిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరే కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**- వైయస్సార్సీపి 25వ వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 25వ వార్డు లక్ష్మీ చెన్నకేశవ పురములో పూల చెట్ల ఆనంద్ భార్య పూల చెట్ల ముత్యాలమ్మ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కోసం పోగా, ఆడపిల్లకు జన్మనిచ్చి తల్లి మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న 25వ వార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు ముత్యాలమ్మ భర్తకు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయముగా 10,000 రూపాయల నగదును వారు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు కౌన్సిలర్కు కృతజ్ఞతలను తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా 25వ వార్డులో ప్రజలకు ఏ సహాయం కావాలన్న కౌన్సిలర్ ముందుండి, ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, సమస్యలను పరిష్కరించుటలో వారికి వారే సాటి అని ప్రజలు తెలుపుతున్నారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ నా వార్డులోని ప్రజలకు ఏ సమస్యలు లేకుండా పరిష్కార దిశగా తాను కృషి చేయడమే నా ప్రధమ కర్తవ్యం అని తెలిపారు. నట శేఖర్ కృష్ణ, సినీ హీరో మహేష్ వారి అడుగుజాడల్లో పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వర్తించడం కూడా జరిగిందని తెలుపుతున్నారు.



## రొద్దం సింగల్ విండో చైర్మన్గా వీరాంజనేయులు



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం సింగిల్ విండో చైర్మన్ గా తెదేపా నాయకుడు నీరు గంటి వీరాంజనేయులు నియమతులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను అధ్యక్షుడిగా నియమించినందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లడానికి విశేష కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## తాడిమర్రి లో పి వి ఎన్ మాధవ్ జన్మదిన వేడుకలు



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బి జే పి కార్యాలయంలో, బి జే పి సీనియర్ నాయకులు గంగలకుంట గోపాల్ రెడ్డి . మండల కన్వీనర్ రాము అధ్వర్యంలో ఘనంగా పి వి ఎన్ మాధవ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా బిజెపి మండల నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేశారు. అన%శీ%తరం వారు ఒకరికరు అబినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిల్లే చంద్ర మోహన్, మరవపల్లి వన్నూర్ రెడ్డి, రమణ ,భాస్కర్ ఆనంద్ ,రాజశేఖర్, పోతలయ్య,పాల్గొన్నారు.

## కర్ణాటక తెలుగు ప్రజా సమితి ఆధ్వర్యంలో ఘన సన్మానం



గోరంట్ల, మేజర్ న్యూస్ : కర్ణాటక తెలుగు ప్రజా సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం గోరంట్ల పట్టణంలోని బాలుగా ఉన్నత పాఠశాలలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంపులో భాగంగా గోరంట్లకి విచ్చేసిన కర్ణాటక తెలుగు ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి బి బాబు, రాజేంద్ర కుమార్, దేవదానం, జిమ్ రమేష్, సంజీవ, బాదుల్లా తదితరులు పాల్గొని ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పెనుకొండ శ్రీనివాసులు మరియు గోరంట్ల మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, టిడిపి మండల యువ నాయకులు నిమ్మల శ్రీధర్ లకు ఘనంగా సత్కరించారు. ఇలాగే ప్రజాసేవకు అంకితం కావాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అడుగు జాడల్లో నడవాలని కోరారు. పూల మాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాబుల్ రెడ్డి, కురబ మహేంద్ర, గంగం పల్లి సుబహాన్, శ్రీనివాసులు, హరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ

**నగదు, బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు**



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలో శనివారం రాత్రిలో దొంగలు పడి నగదు బంగారం ఎత్తు కలిగిన సంఘటన చోటుచేసుకుంది. రిటైర్డ్ ఉపాధ్యాయులు పాముదుర్తి కే చలపతి చంద్రశేఖర్ థియేటర్ వెనుక ప్రాంతంలో గల కొత్త బస్టాండ్ కు వెళ్లే దారిలో కాపురం ఉంటున్నారు. అయితే ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్ర కు వెళ్లడంతో ఇంటికి తాళాలు వేశారు. దీనిని గమనించిన దుండగులు శనివారం రాత్రిలో ఇంటికి తాళాలు పగుల కొట్టి లోపలికి వెళ్ళి బీరువాను పగుల కొట్టి దాదాపు 10లక్షల నగదు మరియు 16తులాల బంగారు నగలను ఎత్తుకెళ్లినట్లు ఎత్తుకెళ్లారు. చుట్టు పక్కల వారు తలుపులు తెరిచి ఉంచడంతో వారికి సమాచారం అందించారు. దీంతో అర్ధాంతరంగా విహార యాత్ర ను ముగించుకొని హుటాహుటిన గోరంట్ల కు చేరుకొని చోరీ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అయితే చోరీ జరిగిన సంఘటనలో భాగంగా క్లూస్ టీమ్ తో పాటు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బిజెపి సీనియర్ నేత మృతికి సంతాపం

**- బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బిజెపి సీనియర్ నాయకుడు నారాయణ గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. సమాచారం అందుకున్న బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, శంకర చంద్రశేఖర్, కొత్త చిన్న చంద్రమౌళి, ఓం ప్రకాష్, మహేష్, శంకరన్న తదితరులు ఘనంగా నివాళు లర్పించారు. తదుపరి మృతదేహానికి పూలమాలవేసి, నారాయణ మృతి పార్టీకి తీరని లోటు అని వారు తెలిపారు. వారు బిజెపి పార్టీకి చేసిన సేవలు అనన్యమైన అని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పరిగి మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకం. ఆట పాటలు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమే. అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న దోస్తులు వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివి పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో. అలా కలిసి జ్ఞాపకాలు నెమరేసుకున్న వారే పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-2009 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. రాము,వనిత రఘు ఆధ్వర్యంలో పూర్వపు విద్యార్థులు నాటి ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ప్రారంభించారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి



ఉపాధ్యాయులు విజయ్ కుమార్ సుకన్య వహీదాఖాన్ లక్ష్మీ నాగమణి నాగరాజు అశ్విని ఉష జరీనా ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు.

## భూతప్ప గుడికి స్థలం కేటాయించండి



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలో వి.అగ్రహారం గ్రామంలో భూతప్ప కాలనీలో ఉన్న భూతప్ప దేవాలయానికి చుట్టూ ఉన్న స్థలాన్ని కేటాయించాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు. వివరాల్లోకి వెళితే మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు వి. అగ్రహారంనకు పల్లెనిద్ర కార్యక్రమం వచ్చిన సందర్భంలో భూతప్ప గుడికి ఒక కమ్యూనిటీ భవనమును మంజూరు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆదివారం దేవాలయంచుట్టూ ఉన్న నల్ల రాళ్ళను తొలగించుటకు గ్రామ ప్రజలు, భక్తాదులు జెసిబి తో చదును చేస్తుండగా వలస గ్రామానికి చెందిన పరమేశ్వర అను వ్యక్తి అక్రమంగా నకిలీగా పట్టాదారు పాస్ పుస్తకమును పొంది ఈ స్థలం నాది అని వచ్చి అడ్డగించడం జరిగినది. గ్రామస్తులు తిరగబడి ఈ భూతప్ప గుడికి చెందినటువంటిస్థలం, నల్లరాళ్ళ గుట్ట దీనిని నీవు పట్టాదారు పాసుపుస్తకంను ఎలా చేయించుకున్నావు?అని తిరగబడగా అతను వెనుతిరిగినట్లు గ్రామ ప్రజలుపేర్కొన్నారు. తక్షణం రెవిన్యూ అధికారులు ఈ నకిలీ పట్టాదారు పొందిన వ్యక్తిపై చట్టరీత్యా చర్య తీసుకుని నకిలీ పట్టాను రద్దుచేసి భూతప్ప గుడికి స్థలమును కేటాయించవలసిందిగా కోరుచున్నారు.

## స్మశాన వాటికకు స్థలం లేక ఇబ్బందులు. కాలనీని సందర్శించిన కార్మిక సంఘం నాయకులు.



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని మామిళ్లకుంట క్రాస్ ఎస్సీ కాలనీలు ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు చేయడానికి స్థలం లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఎస్సీ కాలనీవాసులు కార్మిక సంఘం నాయకులకు దృష్టికి తేవడంతో దీనిపై స్పందించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటేష్. మహిళా నాయకురాలు రమాదేవి ఆదివారం కాలనీలోకి వెళ్లి కాలనీవాసులతో మాట్లాడుతూ స్మశాన వాటిక స్థలం కోసం పలుమార్లు కొత్తచెరువు తాసిల్దార్ను డిప్యూటీ తాసిల్దార్ కు ఎన్నోమార్లు విన్నవించిన ఫలితం లేదని తెలిపారు. శనివారం మామిళ్ళకుంట క్రాస్ కు చెందిన చెన్నమ్మ అనే మహిళా చనిపోతే అంత్యక్రియలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, స్మశానంలో స్థలం లేక వంక పరంబోగు స్థలములు పూడ్చితే భారీ వర్షానికి శవం కొట్టుకుపోతూ ఉంటే, ఆ మృతదేహాన్ని మళ్లీ తీసుకొచ్చి లోతుగా జెసిబి తో గుంత తీసి. పూడ్చారని తెలిపారు. రాత్రిలో ఎక్కడ చెన్నమ్మ మృతదేహం కొట్టుకుపోతుందో నని అనుమానంతో రాత్రంతా కాపలా కాసినట్లు తెలిపారు. ఇలా జరుగుతుందని మేము ఎన్నో సార్లు తాసిల్దార్లకు కి చెప్పిన ఏ మాత్రం స్పందించలేదని, ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మామిళ్ళకుంట క్రాస్ లో మూడు ఎకరాలు స్మశానవాటీకకు స్థలం కేటాయించాలని వ్యవసా కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందనీ, ఇప్పటికైనా ఈ అధికారులు వెంటనే స్పందించకపోతే రాబోయే రోజుల్లో వ్యవసాయ కార్మిక సంఘం తో పాటు ఇతర సంఘాలు తో కలిసి కలెక్టర్ ఆఫీస్ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని తెలిపారు., ఎమ్మార్వని అడిగితే గవర్నమెంట్ స్థలం లేదని చెప్పారు, ఎకరాలు ఎకరాలు ఇతరులకు కట్టబెడుతున్నారని, కానీ పేదవాడికి స్మశాన వాటికి ఒక్క ఎకరా స్థలం కేటాయించమంటే కేటాయించలేకపోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమాదేవి, తదితరులు ఉన్నారు.



## సాధు చెట్టి సంఘం అధ్యక్షులు గా మంగేష్ ఎంపిక

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని మధుర మీనాక్షి కళ్యాణ మండపం లో ఆదివారం హిందూపురం సాధు చెట్టి సంఘం నాయకులు, కమిటీ సభ్యులు కులస్తులు పెద్ద ఎత్తున సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాధు చెట్టి సంఘం నూతన అధ్యక్షులుగా ఎస్.మంగేష్, ఉపాధ్యక్షులు ఎం.భాస్కర్, టీ.ఎం.ముని రాజు లు, ప్రధాన కార్యదర్శిగా వీ.జీ.శ్రీధర్, ట్రెజరర్ గా ఎం.ఎస్. శ్రీధర్, సహాయ కార్యదర్శిగా వినయ్ కుమార్, కమిటీ సభ్యులు గా టీ.వీ.ఆంజనేయులు, జి.సి.సురేష్ ,టీ.వీ.బాలాజీ, వి.శంకర్, రాజేష్ ,ఏ.వీ.నారాయణస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మంగేష్ మాట్లాడుతూ సాధు చెట్టి సంఘం కుల బాంధవులు, పెద్దలు నాపై నమ్మకంతో ఇలాంటి గురుతర బాధ్యతలను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. సాదు చెట్టి సంఘం అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తానని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లోనూ కుల బాంధవుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## మైనర్ బాలిక కిడ్నాప్

### కేసు నమోదు చేసిన పోలీసులు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా బాలి కల కళాశాలలో చదువుతున్న మైనర్ బాలిక ను మంగళ వారం సాయంత్రం ఆమె అక్క భర్త అయిన విజయ భాస్కర్ మోటార్ సైకిల్‌పై మాయమా టలు చెప్పి హాస్టల్ వద్ద నుండి తీసుకె ళ్లినట్లు తండ్రి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా శనివారం బాలిక ఇంటికి తిరిగి వచ్చి, నిందితుడు హైదరాబాదులో నిర్బంధించి అఘా యిత్యానికి తెలిపారు. నిందితుడు పై ఫోక్సో కేసు నమోదు చేసి, నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టమని ఎస్ఐ గోపి తెలిపారు.

## కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్న యువకుడు

పరిగి మేజర్ న్యూస్: మండలంలోని మోద గ్రామానికి చెందిన సయ్యద్ ముబారక్ (18) కడుపునొప్పితో ఆరు నెలల నుంచి ఇబ్బంది పడుతున్నాడు. ఆదివారం కడుపునొప్పి భరించలేక ఇంటిలోనే ఫ్యాన్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## 12న మాజీ వాలంటీర్ల ప్రత్యేక సమావేశం

### - గుడిబండ సర్పంచ్ జిబి కరుణాకర్ గౌడ్.

గుడిబండ, మేజర్ న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని మాజీ వాలంటీర్ల ఈ నెల 12 న మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ తుమ్మల మారమ్మ దేవస్థానం వద్ద సర్పంచ్ జి బి కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో వాలంటీర్స్ అందరికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి మండలంలోని మాజీ వాలంటీర్ లు అందరూ తప్పకుండా హాజరు అయ్యి సమావేశాన్ని జయప్రదం చేయాలని సర్పంచ్ కరుణాకర్ గౌడ్ తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల జీతాలు ఇవ్వటానికి ఇంకా ఎంతకాలం?



పరిగి మేజర్ న్యూస్ : మండలకేంద్రంలో రెండు సచివాలయులు ఉన్నాయి . మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో కాంట్రాక్ట్ సిబ్బంది 22మంది ఉన్నారు. పరిగి గ్రామపంచాయతీలో కాంట్రాక్ట్ సిబ్బంది13మందికి గాను 22మంది ఉన్నారు. వీరికి ఆరు నెలల గడుస్తున్న జీతాలు ఇవ్వటానికి డబ్బులు లేవు అంటూ కాంట్రాక్ట్ సిబ్బందిని నిలువునా ముంచేస్తున్నారు. ఎవరి ఇష్టానికి వారు పరిశుద్ధ కార్మికులను నియమించడంతో ఏ ఒక్కరికి జీతాలు ఇవ్వకుండా ఆ సమస్యను పరిష్కరించడానికి సర్పంచ్ ,అధికారులు ,ఇప్పుడున్న ప్రజాప్రతినిధులు కానీ ఏమాత్రం పట్టించుకునే స్థితిలో లేరని కచ్చితంగా చెప్పవచ్చు. ప్రతిరోజు కార్యాలయం దగ్గరికి చేరుకుని అధికారులను వేడుకున్న స్పందన లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మా కుటుంబాలను ఎలా పోషించుకోవాలో అర్థం కావటం లేదు ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు మా సమస్యలపై స్పందించి వెంటనే మాకు జీతాలు ఇవ్వాలని కోరారు.

## భారీ వర్షాలకు పొంగి పొర్లుతున్న వంకలు వాగులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : గత కొన్ని రోజులుగా వరుణదేవుడు ముఖం చాటేయడంతో రైతు లు ఇతరులు వర్షం కోసం ఎదురుచూసిన సంఘటన కొన్ని రోజులుగా ఉన్నాయి. గత రెండు రోజుల్లో కురుస్తున్న భారీ వర్షా లకు మండల వ్యాప్తం గా చిన్న చిన్న కుంట లు చెక్ డ్యాములు వంకలు వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో రైతన్నలు ఆనం దం వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా కొన్ని రోజు లుగా రైతులు వ్యవ సాయ బోరుబావులు కింద వరి నారు వేసి వరి పంటలను వేయ డానికి సిద్ధమవు తున్నారు. ఈ తరుణంలోనే భారీ వర్షాలు కురవడంతో ప్రత్యామ్నాయ పంటలు వేయడానికి కూడా ఈ వర్షం ఎంత గానో అనుకూలి స్తుందని అధికారుల సూచిస్తున్నారు. ఎన్నో రోజులు ఎదురు చూచిన కల నెర వేరడంతో మండల ప్రజలు హర్షిస్తున్నారు. నల్ల మాడ సమీపం లోనే చిన్న చిన్న చెరు వులు నిండి పొంగిపొర్లుతున్నాయి. ఆ చెరువుకింద రైతు లు వరి పొలాలు వేయడానికి సన్నిద్ధమ వుతున్నారు. దీంతో వర్షపాతం నమోదు 65 మి.మీ నమో దైనట్లు అధికారుల సమాచారం. ఎడతె రిపిలేని వర్షాల కురు స్తుండడంతో రైతన్న లకు ఎనలేని ఆశలుపె రుగుతున్నాయి.

## జాతీయ కరాటే పోటీలలో ప్రతిభ చాటిన ఎల్ ఆర్ జి విద్యార్థుల.



హిందూపురం మేజర్ న్యూస్: కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా, గౌరిబిదనూరు లో ఆదివారం 7 వ జాతీయ స్థాయి కరాటే పోటీలు ఎస్.టి.అన్నాస్ పాఠశాల ఆవరణం లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు హిందూపురం నుండి వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నరు. అదేవిధంగా హిందూపురం రూరల్ మండలం కిరికెర గ్రామం లోని ఎల్.ఆర్.జీ విద్యాలయం నుండి 9 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా అందరూ విజయం సాధించారు. ఒక బంగారు,మూడు రజత, ఐదు కాంస్య పథకాలు కైవసం చేసుకున్నారు. బంగారు పతకం షఫీఉద్దీన్,రజత పతకాలు,చైత్ర, కృష్మిత రాయ్,జనవి,కాంస్య పతకాలు,జోష్న, శ్రీదేవి, వనిత, రుచిత, హర్ష వర్ధన్ లు సాధించారు. ఈ క్రమంలో సీనియర్ మాస్టర్ రఫీక్ అహ్మద్, కోచ్ లు ప్రవీణ్ కుమార్ ,రియాజ్ బాషా, జనార్ధన్ రెడ్డి, సాదిక్ బాషా లు పాల్గొన్నారు. విజేత లను, కరాటే మాస్టర్, కోచ్ లను ఎల్.ఆర్.జి. ప్రధానోపాధ్యాయురాలు సుధా, సెక్రెటరీ బాలసుందరం, ఉపాధ్యాయ బృందం అభినందించింది.

## నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని విద్యుత్ కార్యాల యావరణంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ డి ఈ. మోసేష్ తెలిపారు. కదిరి డివిజన్ పరిధిలోని ముది గుబ్బ, తలుపుల, గాండ్లపెంట, నంబుల పూలకుంట, తనకల్, ఓడి చెరువు, ఆమడగూరు, నల్లచె రువు విద్యుత్ వినియోగదారులు యొక్క దీర్ఘకాలిక సమస్యలు ఏవైనా ఉంటే వాటిని కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ ఫోరం చైర్మన్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక, సాంకే తిక సభ్యుల ఆధ్వ ర్యంలో లిఖితపూ ర్వకంగా తెలియజేసి మీ సమస్యలు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

## భూ కబ్జాలు, దౌర్జన్యాలు కట్టడి చేయండి

**నగరంలో ప్రశాంతతను నెలకొల్పాలి**
**నగర మేయర్ మహమ్మద్ వసీం**



అనంతపురం, మేజర్ న్యూస్ నగరంలో రోజు రోజుకు పెరిగిపోతున్న భూ కబ్జాలు,దౌర్జన్యాలను కట్టడి చేసి నగరంలో ప్రశాంతతను నెలకొల్పాలని నగర మేయర్ మహమ్మద్ వసీం పోలీస్ అధికారులను కోరారు.తన క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నగరంలో ఇటీవల కాలంలో జరుగుతున్న ఘటనల వల్ల ప్రశాంత వాతావరణం దెబ్బ తింటోందన్నారు.నగర నడిబొడ్డున సాయి నగర్ లో ఒక మైనార్టీ కుటుంభం నిర్వహిస్తున్న దుకాణంపై దాడి చేసి దౌర్జన్యంగా తాళాలు వేస్తున్నా కనీసం పోలీసులు అక్కడికి వెళ్లకపోవడం ప్రజలలో ఆందోళన కనిపిస్తుందన్నారు.14 నెలల ముందు కొన్న ఆస్తి డబుల్ రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని బాధితులు ప్రశ్నిస్తున్నారని పోలీసులకు,జిల్లా అధికారులకు పిర్యాదు సైతం చేశారన్నారు.ఇదే విషయంపై డిఎస్పి కి పిర్యాదు చేసిన సాయంత్రమే దౌర్జన్యం చేశారు అంటే నగరంలో పోలీస్ వ్యవస్థ ఉందా అన్న అనుమానాలు ప్రజలలో వ్యక్తమవుతున్నాయన్నారు.సాయి నగర్ ఆస్తి వివాదంలో అధికారులు స్పందించి వాస్తవాలు నిగ్గుతేల్చాలని ఆయన సూచించారు. అదే విధంగా తపోవనం సమీపంలో కోట్లాది రూపాయల విలువ చేసే భూములలోకి దౌర్జన్యంగా వెళ్లి కంచలు తొలగించి ఆక్రమించే ప్రయత్నం చేశారని వీటి వెనుక టీడీపీ నేతలు ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు.జిల్లా కేంద్రలోనే ఇలాంటి దౌర్జన్యాలు జరుగుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి భూ కబ్జాలు,దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అనంతపురం నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా జరుగుతున్న భూకబ్జాలపైజిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని మేయర్ మహమ్మద్ వాసీం డిమాండ్ చేశారు.

### ఆయిల్ ట్యాంకర్

## ద్విచక్ర వాహనం ఢీ

**ఒకరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆయిల్ ట్యాంకర్ తో పాటు ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో అక్కడికక్కడే ఒకరు మృతిచెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని బూదిలివాండ్లపల్లి గ్రామానికి చెందిన మహేంద్ర, కార్తీక్, శ్రీనివాసులు ముగ్గురు కలసి పల్సర్ ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా మండలంలోని రెడ్డి చెరువు కట్ట వద్దకు వెళ్లగానే కదిరి వైపు నుండి ఆయిల్ ట్యాంకర్ తో గోరంట్ల వైపు వెళుతున్న వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే శంకరప్ప కుమారుడు మహేంద్ర (21) మృతి చెందాడు. అలాగే కార్తీక్ (25) శ్రీనివాసులు(23) అను యువకులు తీవ్రంగా గాయపడగా వెంటనే క్షతగాత్రులను గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇరువురి పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.క్షతగాత్రులకు పరామర్శ : గోరంట్ల మండలంలోని రెడ్డి చెరువు కట్ట వద్ద ఆయిల్ ట్యాంకర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటనను తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్, బాలకృష్ణ చౌదరి, టిడిపి మండల యువ నాయకులు నిమ్మల శ్రీధర్ తో పాటు తదితరులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. అలాగే ఆసుపత్రికి వెంటనే చేర్పించి, మెరుగైన చికిత్సలు అందించాలని వైద్య అధికారులను కోరారు.

## అట్టహాసంగా ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు

**వినూత్నంగా ఫల గజమాలతో శుభాకాంక్షలు తెలిపిన తొండపు నాటి రమేష్ రాయల్, మధు రాయల్, రాజేంద్ర,**
**నగరం లో పలు సేవా కార్యక్రమాలు**





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలో అట్టహాసంగా జరిగాయి. ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు తొండపునాటి రమేష్ రాయల్, టీడీపీ నాయకులు మధు రాయల్, టీడీపీ బీసీ నాయకులు రాజేంద్ర లు వినూత్నంగా వివిధ పండ్ల సమహారంగా రూపొందించిన ఫల గజమాలతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తొండపునాటి రమేష్ రాయల్, రాయల్ మధు, జోగి రాజేంద్ర, రవి రాయల్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా సేవలో నిమగ్నమై అనంతపురం నియోజకవర్గ అభివృద్ధిలో విశేష కృషి చేస్తున్న శాసనసభ్యులు దగ్గుపాటి వెంకట ప్రసాద్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకొని, విశేష పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తూ వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి, కమలానగర్ వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుమూర్తి, కౌడికి మధు, వలి, మధు, నరేష్, వినోద్, రుషివర్ధన్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

### కలకలం రేపుతున్న

## చిరుతల సంచారం..

**భయాందోళనలో గ్రామల ప్రజలు**

**కూడేరు మేజర్ న్యూస్:**–కూడేరు మండల పరిధిలోని కలగళ్ల, అంతర గంగా, నాగిరెడ్డిపల్లి, ఇప్పేరు, అరవకూరు, కమ్మూరు గ్రామాల సమీప ఫారెస్ట్ అడవులలో గ్రామాల సమీపంలోని కొండలు దట్టమైన చోట చిరుతపులుల సంచారం కలకలం సృష్టిస్తున్నాయని, ఆయా గ్రామాల ప్రజలు భయందోనాలకు గుర అవుతున్నారు. కమ్మూరు గ్రామంలో నుండి గాలిమరలకు వెళ్లే దారిలో ఉన్న కొండ వైపు కుక్కల్ని ఎత్తుకెళ్లి చంపి తినిన విషయంతెలియవచ్చింది.చిరుతల సంచారం వార్త తెలుసుకున్న స్థానికులు పొలాలు తోటలోకివెళ్లాలంటేనే తీవ్ర భయాందోళనలకు ఆయా గ్రామాల పొలాల రైతులు భయాందోళనలకుగురవుతున్నారు.అటవీ అధికారులు స్పందించి చిరుతల బారి నుండి కాపాడాలని, ఫారెస్ట్ అధికారులు వాళ్ళ ఆదాయాల కోసమే ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి విషయాలను స్పందించి గ్రామాలలో ప్రజలకు మనోధైర్యం నింపాల్సిన బాధ్యత స్థానిక ఫారెస్ట్ అధికారులపైనే ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు జిల్లా ఫారెస్ట్ అధికారులను మండల ఫారెస్ట్ అధికారులను కోరుకుంటున్నారు..




జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
విడపనకల్లు, వజ్రకరూరు,


## గంగినేపల్లి బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయండి

**పంచాయతీరాజ్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**
**వర్షానికి దెబ్బతిన్న బ్రిడ్జిని పరిశీలించిన టిడిపి నాయకులు**
**గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే ఈ పరిస్థితి వచ్చిందన్న టిడిపి నాయకులు**



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్** మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లి బ్రిడ్జికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. సమీప గ్రామాల పరిధిలో గత రాత్రి భారీ వర్షం కురవడంతో బ్రిడ్జి పూర్తిగా దెబ్బతింది. దీంతో గంగినేపల్లి, ఎర్రోనిపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలతో పాటు ఎస్టీ కాలనీల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత బ్రిడ్జిని పరిశీలించి మరమ్మతులకు అంచనాలు వేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే టిడిపి నాయకులను కూడా అక్కడికి వెళ్లి పరిస్థితి పరిశీలించాలని సూచించారు. ఈ మేరకు అధికారులు, టిడిపి నాయకులు ఎల్.నారాయణ చౌదరితో పాటు ఇతర నాయకులు బ్రిడ్జిని పరిశీలించారు. . గతంలో గ్రామస్తులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా.. వైసీపీ నాయకులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఆరు లక్షల రూపాయల మండల నిధులతో తాత్కాలిక మరమ్మతు పనులు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. పనులు కూడా వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే సూచించారు.

# ఉచిత యోగా శిక్షణ ముగింపు కార్యక్రమం



**హిందూపురం మేజర్ న్యూస్:-** స్థానిక పట్టణం మేలాపురం లో అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో వివేకానంద యోగ థెరిపి వారి సౌజన్యం తో ఏర్పాటు చేసిన 30 రోజులు ఉచిత యోగ శిక్షణ కార్యక్రమం ఆదివారం తో ముగిసింది. ఈ సందర్భంగా యోగా శిక్షణ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో యోగ సాధకులు తరలివచ్చారు. ఈ కార్యక్రమం లో యోగ టీచర్ బదరి నారాయణ మాట్లాడుతూ ధ్యానం వల్ల అబ్యాసం వల్ల ,సాధన ద్వారా దేనినైనా సాధించ వచ్చు, ఆరోగ్యమే మహాభాగ్యం, ఆహార నియమాలతో ఆరోగ్యం పొందవచ్చునని, యోగాసనాలు వేయడం తో ఒత్తిడి తగ్గించుకోవచ్చు నని పేర్కొన్నారు. శ్వాస ఉన్నంతవరకు ఇష్టంగా యోగసాధన చేయాలని పేర్కొన్నారు. యోగ వల్ల అనేక రోగాలు నయమౌతాయని, శారీరక ధృఢత్వం, మానసిక ఉల్లాసం ,జ్ఞాపకశక్తి పెరుగుతుందని, ఇది ప్రాచీన కళ, అభ్యాసం చేయడం ద్వార ఈ ప్రక్రియ సులువుగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కరే రమేష్, వెంకటేష్ బాబు, దేవాంగం శంకరప్ప, మహేంద్ర ,హెూమ వెంకటేష్, బాలాజీ కుమార్, ఈరటి బాలాజీ ,నరసింహారెడ్డి ,యోగ సాదకులు ప్రభాకర్, మంచాల రామకృష్ణ, లాయర్ నారాయణగౌడ్, ఓబుళరెడ్డి, లక్ష్మీనారాయణ ,లాయర్ నాగరాజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**980మందికి వైద్య పరీక్షలు, 300 మందికి మెరుగైన చికిత్స కోసం రెఫర్**

**మంత్రి సవితమ్మ స్ఫూర్తితో మెగా హెల్త్ క్యాంప్**



గోరంట్ల, మేజర్ న్యూస్ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మండల నాయకులు నిమ్మల శ్రీధర్ లు ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 980మంది వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతుండగా వారికి ఉచిత పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. అలాగే మెరుగైన చికిత్సల కోసం గుండె సంబంధిత వారికి 18మంది మరియు వివిధ రోగాలతో బాధ పడుతుండగా 272మందికి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా గుండె సంబంధిత వ్యాధులు మరియు స్త్రీల సంబంధిత విభాగం, కీళ్ల నొప్పుల వ్యాధులు, కంటి సంబంధ వ్యాధులు తదితర రోగాల కోసం ఆయా వైద్య నిపుణులు డాక్టర్ హరికృష్ణ, నాగ రాజు, మితిలేష్ రెడ్డితో పాటు తదితర వైద్య బృందం హాజరై రోగులకు పరీక్షలు నిర్వహించారు. అలాగే ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే మెగా వైద్య శిబిరం నిర్వహించేందుకు తీవ్రంగా కృషి చేసిన నిమ్మల శ్రీధర్ కు రాష్ట్ర మంత్రి ఆదేశాల మేరకు మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఎంపీడీఓ నరేంద్ర కుమార్, మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, జనసేన సంతోష్, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, సర్పంచ్ నాగే నాయక్, భాస్కర్ రెడ్డి, పచ్చ అశోక్ కుమార్, నిడిమామిడి, శ్రీనివాసులు, నాగేంద్ర,వేణు, జయరామ్, నరసింహులు, లక్ష్మీ నరసు, గంగం పల్లి సుబహన్, రోహిత్, రుద్ర, వెంకటేష్, త్యాగరాజు, రమేష్, తిరుపాల్, సింగిల్ విండో అధ్యక్షులు చందమూరి గోపాల్ రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, డైరెక్టర్ నబీ రసూల్, దేవర కొండ ఉమా శంకర్, పాయల రమణ, శివశంకర్ రెడ్డి, రవిమోహన్, మనోహర్, ప్రసాద్, కట్టుబడి అంజి, బాబుల్ రెడ్డి, కురబ మహేంద్ర, మల్లి కార్జున, రవి నాయక్, హరి ప్రసాద్, సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆమిదాల గొంది లో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం



**మడకశిర, మేజర్ న్యూస్:**మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండల పరిధిలోని ఆర్. అనంతపురం, ఆమీదాల గొంది గ్రామాలలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్ రెడ్డి,రూరల్ అబ్జర్వర్ మధుమతి రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి లీగల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదన్నారు. వచ్చే 2029 ఎనన్నికలే లక్ష్యంగా వైస్సార్సీపీ నాయకులు కష్టపడి పనిచేసి ఎమ్మెల్యే గా ఈ రలక్కప్పను అదేవిధంగా ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ని గెలిపించుకోవాలని వారు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో

మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎంపీపీ కవితా సత్యనారాయణ, మడకశిర నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, క్రిస్టెన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహ, బూత్ కమిటీ అధ్యక్షులు మల్లి కార్జున గౌడ, పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్, మంజునాథ్, సర్పంచ్ శివన్న, ఆమిదాల గొంది సర్పంచ్ అంజన మూర్తి, కదిరేపల్లి సర్పంచ్ ఆర్మీ మూర్తి, హరే సముద్రం సర్పంచ్ కరియన్న, మెలవాయి సర్పంచ్ రంగనాథ్, ఎంపీటీసీ కామరాజు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జయపద్మ హనుమంతు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తనయుడు జయరాజ్, కౌన్సిలర్ సీనా,టౌన్ కన్వీనర్ సతీష్ కుమార్ మడకశిర పట్టణ సెక్రెటరీ అంజలి,టీడీపల్లి రంగనాథ్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, రఘునందన్,నగేష్, జబి, ధను సీనియర్ నాయకులు నారాయణస్వామి, శ్రీరామ్ రెడ్డి, నాగేంద్ర, బాబు రెడ్డి, రుద్రప్ప,నాగరాజు,దివాకర్, తిమ్మారెడ్డి, తురుకవాడ్లపల్లి రవి,తిమ్మప్ప, నర్సె గౌడ్,రేకులకుంట హనుమంతు,వెంకటేష్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి,నీలకంఠాపురం తిప్పేస్వామి, నరేష్ రెడ్డి, హనుమంతు, దేవరాజ్, హరే సముద్రం,లక్ష్మీనారాయణ,పని, జక్కేపల్లి హరి,శశిధర్, మంజు, రేకులకుంట మహేష్, హరి, జయరాం, హనుమంత రాయప్ప, రోప్పం,కిష్టప్ప శివప్ప, తిమ్మరాజు, రామాంజి, కుమార్, విశ్వనాథ్, గోవింద, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సార్ - జిటిఎస్ టీ 20 లెదర్ బాల్ క్రికెట్ బాల్ క్రికెట్ టోర్నీ



**మడకశిర,మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం అభిమన్యు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్మెస్సార్– జిపిఎస్ స్వాతంత్ర దినోత్సవ లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ టోర్నీలో భాగంగా. ఆదివారం ఫ్రెండ్స్ 11 టీం టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు హెచ్పీఏ ఆర్డిటి సీనియర్స్ జట్టు 20 ఓవర్లలో 163 పరుగులు చేసి ఐదు వికెట్లు నష్టపోయింది.. అనంతరం బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్స్ 11 జట్టు 17.5 ఓవర్లలో 123 పరుగులకే ఆల్ అవుట్ కాగా హెచ్పీఏ ఆర్డిటి సీనియర్స్ టీం 40 పరుగుల తేడాతో సెమీ ఫైనల్ మ్యాచ్ లో గెలిచి ఫైనల్ కి చేరారు. ఈ మ్యాచ్ లో సల్మాన్ ఖాన్ 50 బాల్స్ కి 59పరుగులు చేసి బౌలింగ్ లో 2 వికెట్లు తీసి చేసి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గ నిలిచాడు. గత మూడు రోజులుగా అభిమన్యు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నిర్వాహకులు నాగేంద్ర, రిపోర్టర్ వేణు, డిసిపి రామచంద్ర,కొల్లేష్, విజయ్ స్కోరర్, సురేష్,ఈశ్వర్, హేమంత్ కుమార్ , నరేంద్ర కుమార్, ఎంపీ .కృష్ణ, క్రీడాకారులకు భోజన వసతితో పాటు ప్రతి మ్యాచ్కు క్రీడాకారులకు కూల్ డ్రింక్స్, వసతి కల్పించారు.

## చట్టవ్యతిరేక, కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**నాలుగో పట్టణ సిఐ జగదీష్.**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** జిల్లా ఎస్పీ, ఆదేశాలతో రౌడీషీటర్లు, తదితర నేర చరిత్ర కల్గిన వారికి ఆయా పోలీసుల కౌన్సెలింగ్, నిర్వహించారు

జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ .జగదీష్, ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లు పరిధిల్లో రౌడీషీటర్లు, పాత నేరస్తులు, చెడునడవడిక కలిగిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని... ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. పోలీసు వారి ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజా శాంతికి భంగం కలిగిస్తే రౌడీషీటర్లపై చట్టపరమైన మరింత కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీసు శాఖ ఎల్లపుడూ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందని... నేర ప్రవృత్తి విడనాడాలి అని సూచించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక, కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిలో మొక్కలు నాటుతూ నిరసన




**పుట్లూరు,మేజర్ న్యూస్ :** పుట్లూరు మండలంలోని సూరేపల్లి గ్రామంలో ఏస్సీ కాలనీలో వర్షపు నీటిలో వయ్యారి భామ మొక్కలు నాటుతూ సిపిఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఏస్సీ కాలనీలపై పాలకులు, ప్రజా ప్రతినిధులు చిన్న చూపు చూడడం దారుణమని సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు,కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.సూరేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రభుత్వాలు ఏన్ని మారినా పాలకులు ఏంతమంది వచ్చినా కాలనీకి మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారని తెలియజేశారు.కాలనీలో సైడ్ కాలువలు,సిమెంట్ రోడ్లులేక చిన్నపాటి వర్షం వచ్చిన కాలనీ మొత్తం చిన్నపాటి కుంటలాగా దర్శనమిస్తున్నాయని తెలియజేశారు.నీళ్లు నిలిచి మురికి నీటిలోనే కాలనీవాసులు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు.మురుగు నీటితో దోమలు పెరిగి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఎస్సీ కాలనీలో నీటి సమస్యను కూడా తీర్చాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఓబుళపతి, ఆదెన్న, కుళ్లాయప్ప,రామంజి,గ్రామస్తులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటలు సాగు పై సమీక్ష సమావేశం వెంటనే నిర్వహించాలి

### -ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ పంటల సాగుపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు తరిమెలనాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వి శివారెడ్డి ,జి విరుపాక్షి ,ఎన్ మధుసూదన్, జిల్లా సహాయ కార్యదర్శులు బిహెచ్ రాయుడు ,డి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో 3.42లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు సాగులోకి వస్తాయని అధికారుల అంచనా వేసిన 1. 50 లక్షల హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యా అన్నారు. ఇంకా రెండు లక్షల హెక్టార్లలలో సకాలంలో వర్షాలు రాక పంటలు సాగు చేయడానికి రైతులు సిద్ధమైన జూన్ ,జూలైలో విత్తనం వేయడానికి కావలసిన వర్షం రాకపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో అన్నదాతలు ఉన్నారన్నారు. జూన్ లో 21.7 మి.మీటర్లు జూలై లో 46.4 మి.మీటర్లు లోటు వర్షపాతం ఏర్పడడంతో పంటలు సాగు చేయక రెండు లక్షలు హెక్టార్లు బీడుగా ఉన్నాయన్నారు. జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు పంటల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించి ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల అయినా విత్తనాలు వేయడానికి ప్రభుత్వం వెంటనే రైతులకు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలన్నారు.అన్నదాత సుఖీభవ ఆగస్టు రెండో తేదీన ప్రభుత్వం విడుదల చేసిందని, ప్రభుత్వం ప్రకటించిన నిధులు ఇప్పటికీ జిల్లాలో చాలామంది రైతులకు జమ కాలేదు అర్హుల జాబితాలో ఉన్న రైతులకు కూడా జమ కాకపోవడంతో దిక్కుతోచని పరిస్థితి అన్నదాతలో ఉన్నారన్నారు. అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ నిధులు వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. 2023 -2024 లో ఖరీఫ్ రబీ లో పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నిధులు విడుదల చేయకపోవడం తో రైతుల ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం ఖరీఫ్ పరిస్థితి రైతాంగానికి రావాల్సిన పంట నష్ట పరిహారం ఇన్సూరెన్స్ పై సమీక్ష చేసి వెంటనే రైతులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## భూ కబ్జారాయుళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి : సిపిఎం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలో భూకబ్జారాయుళ్ల అరాచకాలు మితిమీరిపోవడంతో నగరంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి అవుతున్నారని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి. రామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకుల పేర్లు చెప్పి భూ కబ్జాదారులు విచ్చలవిడిగా దారుణాలకు, అన్యాయాలకు పాల్పడుతున్నా పోలీసు యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోవడంలేదని, నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయకపోగా వారిపైనే కేసులు పెడతామని మీరు అధికార పార్టీ వారు చెప్పినట్లు నడుచుకోవాలని చెప్పడం చూస్తుంటే ఈ రాష్ట్రంలో, జిల్లాలో పోలీసు యంత్రాంగం, రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ఎక్కడ చూసినా భూ కబ్జాలు మితిమీరడంతో ప్రశాంతంగా ఉన్న నగరంలోని ఉద్యోగులు, వ్యాపారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.అధికార పార్టీ నాయకులు శాంతి భద్రతలను కాపాడుతామని భరోసా కలిగించడంలో విఫలమవుతున్నారన్నారు. ఇప్పటికైనా భూకబ్జాదారుల పట్ల అధికార పార్టీ కఠినంగా వ్యవహరించాలని కోరారు. నగరంలో అధిక వడ్డీలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఆరోగ్య అవసరాల కోసం లేదా కుటుంబ అవసరాల కోసం కొందరు అధిక వడ్డీ వ్యాపారం దగ్గర డబ్బులు తీసుకొని వడ్డీలకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని ఎంత డబ్బు లు కట్టిన అసలు మాత్రం తీరడం లేదని తీవ్ర మనోవేదన గురై ఆత్మహత్య చేసుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికైనా భూ కబ్జాదారులను ,అక్రమ వడ్డీ దారుల పైన కఠిన చర్యలు తీసుకోకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.



# సిపిఐ కార్యాలయంలో 14వ మహాసభలు

### నూతన కార్యవర్గం ఎన్నిక




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఐ కార్యాలయంలో 14వ మహాసభల సందర్భంగా పట్టణ ప్రతినిధులు మహాసభ బిటి పకీరప్ప కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ పాల్గొని పతకావిష్కరణ చేశారు. మృతువీరులకు పాత గుంతకల్లు అమ్మాలి నాయకులు చితాంబరం నివాళులర్పించిన అనంతరం, ప్రతినిధుల మహాసభల్లో కామ్రేడ్ డి జగదీష్ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో ఉన్నటువంటి కొన్ని సమస్యలను పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దాంట్లో భారత కమ్యూనిస్టు పార్టీ నూతన నాయకత్వం పనిచేయాలని గుంతకల్లు నెలకొన్న మిల్లు పరిశ్రమను కుటిరి పరిశ్రమగా ఏర్పాటు చేయాలా, గుంతకల్లు నుంచి గుత్తి బైపాస్ లైన్ లోనే వెంటనే ప్రారంభించాలా, ప్రజల యొక్క సమస్యలో భాగస్వాములై వారి యొక్క సమస్యను పరిష్కరించే దిశ. తదనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేయడం జరిగింది. సిపిఐ పట్టణ కార్యదర్శిగా ఎస్ గోపీనాథ్ రెండవసారి, ఎస్ఎండి గౌస్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గా మూడవసారి ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులు బి గోవిందు, ఎం వీరభద్రస్వామి బి మహేష్ దేవేంద్ర, ఓబులేసు ఈశ్వరయ్య, వాసు దాసరి శ్రీనివాసులు వెంకటనాయకు ఆహ్వానితులుగా చితాంబరంలను ఎన్నుకోవడం జరిగింది. 19మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవింద్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్రస్వామి నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రూరల్ కార్యదర్శి, సహకార కార్యదర్శి రాము రాయల్, రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ఏఐటియుసి మండల అధ్యక్షులు సురేషు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, లాయరు నరసింహ రావు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లెను కలిసిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుద్దల ప్రవీణ

**ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలను ఆదివారం అనంతపు రంలోని ఎమ్మెల్యే నివాసంలో కొత్తచె రువు వ్యవ సాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుద్దల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి మర్యా ద పూర్వకంగా కలిశారు. అనంతరం మార్కెట్ యార్డ్ డైరెక్టరు బుద్దల ప్రవీణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మీ ప్రాంత అభివృద్ధి, రైతుల కోసం చిత్తశుద్ధితో పనిచే యాలని మాజీమంత్రి పల్లె తనకు సూచిం చినట్లు చెప్పారు. అలానే పార్టీ కోసం మరింత కృషి చేయాలని చెప్పారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా టిడిపి పార్టీ కోసం రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా పనిచే స్తామని ఎమ్మెల్యే, మాజీమంత్రి కి హామీ ఇచ్చినట్లు బుద్దల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి తెలిపారు. తమపై ఎంతో నమ్మకంతో కొత్తచెరువు వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ గా ఎంపిక చేసిన మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.



## కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఈనెల 18వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందునూరు నాగరాజు పిలుపునిచ్చారు. స్థానిక బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ సమస్యలపై నిత్యం పార్టీ కార్యక్రమాలను కొనసాగించాలని, ప్రతి మండలాన్ని సందర్శించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పార్టీ నాయకులకు, కార్యకర్తలను కోరారు. త్వరలో జరుగబోవు స్థానిక ఎన్నికల్లో ప్రతి చోట అభ్యర్థులను నిలబెట్టడానికి సమాయత్తం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి గొల్ల నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షులు జయచంద్ర, ఉపాధ్యక్షులు ఫకృద్దీన్, కార్యదర్శి తమ్మేపల్లి రాజు, మండల అధ్యక్షులు బీటీపీ నాగరాజు, మండల నాయకులు హేమంత్, మల్లికార్జున, లేపాక్షితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జన్మదిన వేడుకలు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పిలుపుమేరకు హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు మోడల్ కాలనీ నందు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జన్మదినం సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి అధ్యక్షతన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో దశాబ్దాలుగా పనిచేస్తూ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర అధ్యక్షునిగా సారథ్యం ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా దూసుకెళ్తున్న కార్యకర్తల కష్టం తెలిసిన నాయకుడు రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యత నిర్వర్తిస్తున్నారు. వారికి ఆ భగవంతుడు ఎల్లవేళలా చల్లని దీవెనలు అందించాలని మనసారా కోరుకుంటున్నానని తెలియజేశారు. అనంతరం కేకను కట్ చేసి తోటి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి, మహిళా మోర్చా లక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి రవి, పట్టణ ఉపాధ్యక్షులు పాపన్న, చంద్రశేఖర్, శంకర్ స్వామి, నారాయణప్ప, నాగేంద్ర, శివప్ప, సీనియర్ నాయకులు సత్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, మంజు, దీపక్, సాయి, వినయ్, జస్వంత్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాదుచెట్టి నూతన సంఘం ఏర్పాటును ఖండించిన : సంఘం నాయకులు జిసి శ్రీధర్



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణం శ్రీ సాదుచెట్టి సంఘం నూతన కమిటీ మధుర మీనాక్షి కళ్యాణ మండపం నందు ఆదివారం నాడు ఏర్పాటుచేసిన కమిటీ చెల్లదని హిందూపురం పట్టణం శ్రీ సాదుచెట్టి సంఘం ప్రెసిడెంట్ జిసి శ్రీధర్, సెక్రటరీ నాగరాజు, ట్రెజరర్ జీకే లక్ష్మీప్రసాద్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జి సి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం కమిటీ ఉండగా, మరలా ఇంకో కమిటీని ఏర్పాటు చేయడం సరికాదని అని అన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసుకున్న నూతన కమిటీ ఏర్పాటు చెల్లుబాటు కాదని వారు పేర్కొన్నారు.



# మోసం చేయడం చంద్రబాబు నైజం

**ఏడాదిన్నరైనా హామీలు అమలు చేయడం లేదు**

**ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత - పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి**

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఎన్నికలకు ముందు ప్రజలకు హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని తుంగలో తొక్కి ప్రజలను మోసం చేయడం సీఎం చంద్రబాబునాయుడి నైజం అని బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామంలో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పాలవెంకటాపురం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించారు. ఈ సందర్భంగా పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి నేతలు సూపర్ సిక్స్ పేరుతో అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా జగనన్న ప్రభుత్వంలో కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేశామని ఆయన గుర్తుచేశారు. ఏడాది తిరగక ముందే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి, కుటుంబ సభ్యులు**



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ జన్మదిన సందర్భంగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నెట్టెం బాలకృష్ణ కాంట్రాక్టర్ ఆర్థిక సాయంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి కుమార్తె మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని దాదాపు 400 మంది రోగుల సహాయకులకు అన్నప్రసాదాన్ని పంచిపెట్టా పెట్టారని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాయి ట్రస్ట్ బృందం పాల్గొన్నారు.

# అస్ర క్లినిక్‌పై దుండగుల దాడి

**బాధితులకు అండగా నిలిచిన సీపీఐ నగర సమితి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని సాయినగర్ 6వ క్రాస్‌లో ఉన్న అస్రహాస్పిటల్, క్లినిక్ పై శనివారం రాత్రి దుండగులు దాడి చేసి, షట్టర్ తాళాలను ధ్వంసం చేసి కొత్త తాళాలు వేసుకున్నారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఆదివారం డీఎస్పీని కలసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ సుమియా, డాక్టర్ షరీఫ్ దంపతులు ఏడాదిన్నర క్రితం ప్రదీప్ అనే వ్యక్తి నుండి ఈ దుకాణాన్ని సక్రమంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. అయితే అదే ఆస్తిని కుంటిమద్ది శివశంకర్ పేరిట రెండవ రిజిస్ట్రేషన్ (డబుల్ రిజిస్ట్రేషన్) జరగడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. ఈ మోసాన్ని ఉపయోగించుకుని దుండగులు దాడికి పాల్పడి, క్లినిక్‌ను కబ్జా చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. పోలీసులకు దాడి సమాచారం ఇచ్చినా వెంటనే స్పందించకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఇటీవల అసభ్య భాషలో బెదిరింపు కాల్స్ వస్తున్నాయని వెల్లడించారు. దాడి చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట చేయాలని డిమాండ్ చేశారు. అసలైన యజమానులకు ఆస్తి హక్కులు తిరిగి ఇవ్వాలిని బాధిత కుటుంబానికి తక్షణమే పోలీసు రక్షణ కల్పించాలన్నారు . డబుల్ రిజిస్ట్రేషన్ మోసంపై రిజిస్ట్రేషన్ అధికారుల పాత్ర పై విచారణ చేపట్టాలన్నారు. ఇటీవలి కాలంలో అనంతపురం శాసన సభ్యుడి పేరు చొప్పకొన్ని కొందరు దుండగులు కబ్జాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, ఫలితంగా నగరంలో శాంతి భద్రతలు దెబ్బ తింటున్నాయని సీపీఐ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఇటువంటి అక్రమ చర్యల నుండి కాపాడాలని డీఎస్పీని కోరారు. ఈ లాంటి దౌర్జనకారులు, భూ కబ్జాదారుల పైన ఉక్కుపాదం మోపేందుకు సిపిఐ బాధితులకు అండగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు లింగమయ్య, సంతోష్ కుమార్, నగర సహాయ కార్యదర్శులు బావి గడ్డ రమణ, కృష్ణుడు, జిల్లా సమితి సభ్యులు జయలక్ష్మి, ఎల్లుట్ల నారాయణస్వామి, బంగారు భాష చాంద్ బాషా, అడ్వకేట్ శ్రీనివాసులు, నగర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, ఏఐవైఎఫ్ నగర్ కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సమైఖ్య నాయకులు యశోదమ్మ, ఖాజా పీరా ఖజా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఐదేళ్ల పాలనలో దళితుల అభివృద్ధి శూన్యం

- మాజీ సీఎం జగన్ ఐదేళ్ల పానలలో దళితులను వేధించిన వారిపై చర్యలు శూన్యం.
- జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ తిరిగినా దళితులు అడ్డుకోవడం ఖాయం..
- వైసీపీలో అంతర్గత విభేధాలను టీడీపీపై రుద్దే ప్రయత్నం సరికాదు..
- అవినాష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి సీట్ల కోసం వైసీపీలో పోటీ.
- సతీష్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా లోకేష్, బీటెక్ రవిలపై విమర్శలు.
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వ్యాఖ్యలు.



మడకశిర మేజర్ న్యూస్: దళితులపై అరాచకాలు, వేధింపులు, హత్యలు, దాడులు, అత్యాచారాలతో దళితులపై దహన కాండ సృష్టించడం జగన్మోహన్ రెడ్డి నైజమని...అధికారం కోల్పోయినా జగన్మోహన్ రెడ్డికి దళితులపై చిన్నచూపు తగ్గలేదని మడకశిర శాసనసభ్యులు, టీడీపీ పొలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు తెలిపారు. పులివెందులలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.రాజు వైసీపీ నేతలు దళితులపై చేస్తున్న అరాచకాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో దళితులపై చేసిన అరాచకాలు చాలవన్నట్లుగా....అధికారం కోల్పోయిన తర్వాత కూడా దళితులను వేధించడం, నిర్బంధించడం, చిత్రహింసలకు గురిచేయడం, చంపేస్తామని బెదిరించడం వంటి దుర్మార్గపు చేష్టలకు పాల్పడడం అత్యంత దుర్మార్గమన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళితులను చంపి, డోర్ డెలివరీ చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా....వారికి మరింత ఉన్నత స్థానాన్ని పార్టీ కట్టబెట్టి, తన ప్రక్కన కూర్చోబెట్టుకుని భోజనం చేశాడన్నారు. జగన్మోహన్ రెడ్డి నోరు తెరిస్తే నా ఎస్సీలు, నా ఎస్టీలు అని మాట్లాడతాడు....ఎస్సీలు నా ఓటు బ్యాంకు అంటారు. కానీ ఎస్సీలను వేధించిన, చిత్రహింసలకు గురిచేసిన, చంపిన, చంపేస్తామని బెదిరించిన తమ పార్టీ నేతలను మాత్రం భుజాన పెట్టుకుని తిరుగుతాడన్నారు. దళితులపై ఏమాత్రం అభిమానం ఉన్నా జగన్మోహన్ రెడ్డి ఇలా చేయడు. కేవలం ఓట్ల కోసం మాత్రమే జగన్మోహన్ రెడ్డి దళితులను ఓటుబ్యాంకుగా చూస్తున్నాడు తప్ప...దళితులపై జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం ప్రేమ, అభిమానం, గౌరవం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయినా అహంకారం కోల్పోలేదని. అనిల్ రెడ్డి, దినేష్ రెడ్డి అనే భూమన అనుచరులు పవన్ అనే దళిత యువకుడిని అభినయ్ రెడ్డి కార్యాలయంలో నిర్బంధించి, పోలీసు లాఠీతో కొట్టి, చిత్రహింసలు పెట్టి, వీడియో తీసి తన తండ్రికి పంపించి చంపేస్తామని బెదిరించారని. పోలీసులకు ఫిర్యాదు చేస్తే రెండో కొడుకుని కూడా చంపేస్తామని బెదిరించారన్నారు. దళితులు మా ఓటు బ్యాంకు అని చెప్పిన జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలతో వేధించారు. దళితులకు జరిగిన అన్యాయంపై పోరాడిన దళిత నాయకులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిన నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డిదన్నారు.. నా ఎస్సీలు, నా ఎస్టీలు అని మాట్లాడే వైసీపీ నేతలు....ఎస్సీలను భూమా కరుణాకర్ రెడ్డి తనయుడు అభినయ్ రెడ్డి తన కార్యాలయంలో బంధించి, చిత్రహింసలు పెడితే కనీసం అలాంటివారిని పార్టీ నుండి కూడా సస్పెండ్ చేయరా? బహిష్కరించరా? అభినయ్ రెడ్డి తన సొంత ఇంటిలో ఇంతటి దుర్మార్గానికి పాల్పడితే చర్యలు తీసుకోరా? అని ఆయన ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి వంటి అహంకారపూరిత వ్యక్తి ఈ రాష్ట్రానికి, రాజకీయ వ్యవస్థకు చాలా ప్రమాదమన్నారు.. భూమా కరుణాకర్ రెడ్డి నోరెత్తితే టీడీపీ మీద అపనిందలు వేయడం, అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో ఎక్కడ తిరిగినా దళితులు తమ నిరసన తెలుపుతారని జగన్మోహన్ రెడ్డి చేపట్టే ప్రతి పర్యటనను దళితులు అడ్డుకుంటారన్నారు. దళితులంటే ఏమాత్రం గౌరవం లేని జగన్మోహన్ రెడ్డికి దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు, అర్హత లేవన్నారు. ప్రతి గ్రామానికి సాక్షి రిపోర్టర్లను పెట్టిన జగన్మోహన్ రెడ్డి అక్కడ ఏమీ జరగకపోయినా...జరిగినట్లు చిత్రీకరించి కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు.. వైసీపీ నేతలు అడ్డుకులు సృష్టించినంతమాత్రాన ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికలు ఆగే పరిస్థితి లేదని, ఆటంకాలు సృష్టిస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు.. త్వరలో వివేకానందరెడ్డి హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డి జైలుకు వెళతాడని,. మద్యం కుంభకోణంలో జగన్మోహన్ రెడ్డి అరెస్టు అయితే పులివెందుల అసెంబ్లీ స్థానంలో పోటీ చేస్తాను అని అంటున్నావని రికార్డుతో సహా అవినాష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి దగ్గరకు వెళ్లాయన్నారు. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి నిన్ను ఏమైనా చేస్తారేమో అనే భయంతో...నువ్వు కూటమి ప్రభుత్వం, లోకేష్ , బీటెక్ రవిపై నిందలు మోపడం సరికాదన్నారు. పులివెందుల గడ్డమీద పై తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుందన్నారు. గత ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి నియోజకవర్గంలో రోడ్లు దారుణమైన పరిస్థితిలో ఉండడం మేము ఊహించలేదని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు. ఈ సమావేశంలో ఎం.ఎస్.రాజుతో పాటు టీడీపీ గిరిజన నాయకులు ధారూనాయక్ ఉన్నారు.



## జాతీయ విద్యా విధానం దేశ విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయికి చేర్చింది...బొమ్మన ఓబిరెడ్డి

శింగనమల,మేజర్ న్యూస్ : జాతీయ విద్యా విధానం దేశ విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయికి చేర్చిందని శింగనమల మండల బిజెపి అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి తెలియజేశారు. శింగనమల మండల కేంద్రంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు వివరించారు.దేశంలో గత 11 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓబిరెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ పథకం ద్వారా సాంస్కృతిక ప్రదేశాల అభివృద్ధికి పీఎం నరేంద్ర మోడీ సుమారు 1,900 కోట్లు పెట్టుబడి పెట్టారని తెలిపారు.రాష్ట్రంలో 27.77 కోట్లతో అమరావతి చారిత్రక పర్యాటక కేంద్రాలు,43.08 కోట్లతో శ్రీశైలం దేవస్థానం,54.04 కోట్లతో సింహాచలం దేవస్థానం అభివృద్ధి చేసిన ఘనత నరేంద్ర మోడీదేనని తెలియజేశారు. ప్రతి సంక్షేమ పథకం నేరుగా ప్రజలకే పథకాలు అందేలా చేశారని, కేంద్ర ప్రభుత్వం నుంచే వచ్చే ప్రతి పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల ప్రజలు మరియు బిజెపి నాయకులు ఓబులేష్ యాదవ్, మానవతి వెంకటయ్య, మల్లెల శ్రీనివాసులు, గుజ్జల యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరతను నివారించాలి

## పెరిగిన ఎరువులు ధరలు తగ్గించాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు డిమాండ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** పంటలకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా యూరియా కొరతను నివారించాలని,పెరిగిన ఎరువుల ధరలను తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు సరఫరా చేస్తున్న ఎరువులల్లో 70 నుంచి 80 శాతం ప్రైవేటు వ్యాపారులకు కేటాయిస్తున్నారని, సొసైటీలకు, డీసీఎంఎస్‌లకు అరకొరగా కేటాయించడంతో ప్రైవేటు ఎరువుల వ్యాపారస్తులు ఎరువుల కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్మి లాభాలు గడిస్తున్నారన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు సమయంలో ఎరువుల దుకాణాల నుంచి లింకు ఉత్పత్తులను కొనలేక ఇబ్బంది పడుతున్నారని, యూరియాతో పాటు లింకు ఉత్పత్తులుగా భావించే నానో ఎరువులు, బయో స్టీమ్యులెంట్స్ లాంటి ఎరువులను కొనాలని ప్రైవేటు ఎరువుల వ్యాపారస్తులు రైతులపై ఒత్తిడి తీసుకురావడం తీవ్ర అన్యాయమని ధ్వజమెత్తారు. యూరియా కావాలంటే ఇతర ఎరువులను కోనాలని బలవంతగా అంటగట్టడం 1955 నిత్యవసరాల చట్టానికి విరుద్ధమన్నారు. ఎరువులను రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ సొసైటీలు, డీసీఎస్ఎంఎస్‌లు మరియు రైతుసేవా కేంద్రాల ద్వారా ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఎరువుల ధరలు పెరిగాయన్నారు. యూరియా, డీఏపీ, 28-28 -0 ఎరువులు మినహా మిగతా వాటి ధరలు పెరిగాయని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. సగటు బస్తాకు రూ.50లు నుంచి రూ.350లకు పైగా పెరిగాయి. అత్యధికంగా 10 -26-26 ఎరువులు బస్తా (50 కేజీల) ధర రూ.1,470ల నుంచి రూ.1,800ల వరకు పెరిగింది. పోటాష్ (50 కేజీల) బస్తా ధర రూ.1,550ల నుంచి రూ.1,800లు కావడం రైతులకు పెనుభారంగా మారింది. డ్రిప్ ద్వారా వినియోగించే ఎరువుల ధరలు ఇప్పటికే 25 నుంచి 60 శాతం మేర పెరిగాయి. ఉద్యానవన పంటలకు ఉపయోగించే మైక్రో న్యూట్రియంట్స్ (సూక్ష్మ పోషకాలు) కూడా అందుబాటులో లేవు. గత ఆరు సంవత్సరాలుగా సూక్ష్మ పోషకాలను సబ్సిడీతో ప్రభుత్వం అందించడం లేదన్నారు. యూరియా అందుబాటులో లేదని సాక్షాత్తు తెలుగుదేశం పార్టీ ఎంపీలే నిన్నటి రోజున పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్రమంత్రిని కలసి లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేశారంటే కొరత ఎంత తీవ్రంగా ఉందో అర్థం అవుతుంది. పైగా కౌలు రైతులు ఎక్కువగా యూరియా వాడుతున్నారనడం సరైనది కాదు అన్నారు. సాయిల్ టెస్టులు చేస్తున్నారు కానీ వాటి ఆధారంగా ఎరువులు వాడకోవాలని ప్రచారం తగినంతగా లేదు, సేంద్రియ ఎరువులు, పశువులు ఎరువులు అందుబాటులో లేవు, సూక్ష్మ పోషకాలు ప్రభుత్వం సరఫరా చేయటం లేదు, గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచటంలో విఫలమవుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీపై కోత విధించి ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎక్కువగా ఎరువులు వాడుతున్నారని రైతులపై నెపం నెట్టి తప్పించుకోవడం సిగ్గు చేటున్నారు . ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఖరీఫ్ సీజన్‌లో రైతాంగానికి అవసరమైన ఎరువులను అందుబాటులో తీసుకొచ్చి ప్రభుత్వ ఏజెన్సీల ద్వారానే అందించాలని, తద్వారా ప్రవేటు వ్యాపారస్తుల బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని, పెరిగిన ఎరువులు ధరలు తక్షణమే తగ్గించాలని బిహెచ్ రాయుడు విజ్ఞప్తి చేశారు.



## పాంచజన్య పాఠశాల ఉపాధ్యాయినిలకు ఒడి బియ్యం,పట్టు చీరలు పంపిణీ

**హిందూపురం మేజర్ న్యూస్:** వరలక్ష్మి పండుగను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో పాఠశాల అధ్యక్షులు, వ్యవస్థాపకులు శ్రీనివాసులు, భారతి ఆధ్వర్యంలో పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయిని లకు,మహిళా సిబ్బందికి ఒడి బియ్యం పెట్టి , పట్టు చీరలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ తన కుటుంబ సభ్యులే అన్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అందరూ పాఠశాలను వారి సొంత ఇల్లుల భావించి, విద్యార్థులను వారి సొంత బిడ్డల్లా చూస్తూ, విద్యతో పాటు వారికి సమాజం గురించి వివరించడంతో మంచి ఫలితాలతో పాటు తమ పాఠశాల విద్యార్థులు ఏ రంగాన్ని ఎంచుకున్న ఆ రంగంలో రాణిస్తున్నారని అన్నారు. అనంతరం అందరికీ భారతి శ్రీనివాసులు, కరస్పాండెంట్, సెక్రటరీ డి.ఎస్ నందకుమార్ లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ లు స్మిత, నందిత, ఏఓ భాస్కర్, పాఠశాల సూపరిటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎం లు శశికళ, అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్ తో పాటు సిబ్బంది, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో విస్తు పోయే నిజాలు

### మహిళా డిఎస్పి మహబూబ్ బాషా లోతుగా విచారణ.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో నివాసం ఉంటున్న, ఓ నిరుపేద కుటుంబంలో చదువుకోవాల్సిన వయసులో ఇంట్లో జరగడానికి,పస్తులు లేకుండా గడవడానికి, తెలిసినవారి ఇంటికి ఇంట్లో పనిమనిషిగా వెళ్ళింది బాలిక. పనికి ఎందుకు వెళ్లాల్సి వచ్చిందంటే, ఆ బాలికకు ఇంట్లో మతిస్థిమితం లేని అవ్వ, ఇంట్లో పెద్ద దిక్కు లేక, నెల రోజులు పని చేస్తే, చాలిచాలని జీతం వస్తుంది. చదువుకోకుండా పనికి వెళ్లిన ఆ ఇంట్లో కుటుంబ సభ్యులు కూడా, భోజనం పెట్టి నెలకు 500, కూడా ఇవ్వకుండా ఇంట్లో అన్ని పనులు చేయించుకుంటున్నారు, అంతేకాకుండా ఇంటికి వచ్చినవారు ఈ బాలికను, మాయ మాటలు చెప్పి చిత్రహింసలకు గురి చేస్తూ, అత్యాచారం చేసిన దౌర్భాగ్య పరిస్థితి. మరోవైపు అత్యాచారం చేసిన వాడు. తనకు 40 రెండు సంవత్సరాలనీ, నీకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లి చేసుకుంటానని ప్రతి రోజు బాలిక పై అత్యాచారానికి పాల్పడుతున్నాడు. తెలిసిన చోట బయట రూమ్ కి కూడా తీసుకెళు న్నాడు. ఆ రూమ్ కి వెళ్ళిన చోట అత్యాచారానికి పాల్పడుతున్నాడని, విధి లేని పరిస్థితులలో తాను ఇవన్నీ భరించానని, బాలిక పోలీసులు ముందు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. డి.ఎస్.పి మహబూబ్బాషా, పూర్తిస్థాయిలో లోతుగా విచారణ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఉపాధ్యాయ సమస్యలు.. విద్యారంగ పరిరక్షణకై పోరాడే ఏకైక సంఘం... యుటిఎఫ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, ఈశ్వరయ్య సంయుక్తంగా యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1974 ఆగస్టు 10న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపించడం జరిగింది. ఈరోజు 52వ యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఆనాటి నుండి ఇప్పటివరకు అనేక ఉద్యమాలలో పాల్గొని, విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యలు పట్ల నిరంతరం పోరాటాలు చేస్తూ, అనేక సౌకర్యాలను సాధించిన సంఘంగా, రాష్ట్రంలో లక్ష సభ్యత్వం కలిగిన ఏకైక సంఘం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అని తెలియజేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్న ఉపాధ్యాయ సమస్యలు మరియు విద్యారంగ సమస్యలపై గొంతెత్తి ప్రశ్నించే ఏకైక సంఘం ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అని అని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు వి.గోవిందరాజులు మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సిపిఎస్ విధానాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇవ్వడం వల్ల ఉద్యోగులు ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వాన్ని నమ్మడం జరిగింది. కానీ సంవత్సరం గడిచిన ఇంత వరకు సిపిఎస్ విధానం గురించి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేయడం సమంజసం కాదని మండిపడ్డారు. అదేవిధంగా విద్యా రంగంలో తొమ్మిది రకాల పాఠశాలను



మార్పు చేసి విద్యారంగం బలహీనపడడానికి కారణంగా చెప్పవచ్చు. బదిలీలు, ప్రమోషన్లు జరిగి మూడు నెలలు కావస్తున్న వారికి ఇంత వరకు జీతాలు చెల్లించలేదని, వెంటనే వారికి పొజిషన్ ఐడీలు క్రియేట్ చేసి సకాలంలో జీతాలు అందించాలని డిమాండ్ చేశారు. మాజీ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను, పిఆర్సి అరియర్స్ ను, నూతన పి ఆర్ సి కమిటీ వేసి, మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీనియర్ నాయకులు కె.నాగేంద్ర, గంగాధర, వెంకట నాయుడు, ఓబుళపతి, రోగప్ప, శ్రీనివాసులు, కృష్ణయ్య, ముత్యాలప్ప, రమేష్ ,రామ్మూర్తి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాల హాజరైన ఎమ్మెల్యే జేసీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహాల్లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధర్మకర్తల మండల నియామకానికి దరఖాస్తులు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని ఆలూరు కోన గ్రామం శ్రీ కోన రంగనాథ స్వామి దేవాలయమునకు నూతన ధర్మకర్తని మండల ఏర్పాటు కు దేవాదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయా ఆలయాల ఇఒ రామాంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావునా ఆగస్టు 25 తేదీ గడువులోపు ఆసక్తిగల వారు అనంతపురం జిల్లా దేవదాయ శాఖ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని ఇ.ఒ తెలిపారు. దరఖాస్తుల కొరకు దేవస్థాన కార్య నిర్వహణ అధికారి ని సంప్రదించాలని ఆయన కోరారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో టిడిపి మైనార్టీ నాయకులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హిందూపురం అసెంబ్లీ అధ్యక్షుడు ఎం.డి.ఎస్ హిదాయత్ , 7 వ వార్డ్ మహబూబ్ బాషా, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి ఎం.డీ.ఏ అమన్, రహమత్పూర్ యూత్ లీడర్ హసీబ్, ఐటిడిపి సాదిక్, యాసిన్, శామీర్, రెహ్మాన్, సుహేబ్, షఫీ,నౌషాద్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నిమ్మకాయల రాము నియామకం.




**హిందూపురం మేజర్ న్యూస్ :** విజయవాడ లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ సమితి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక పట్టణ జనసేన నాయకులు నిమ్మకాయల రాము ను రాష్ట్ర గణేష్ ఉత్సవ సమితి కార్యవర్గ సభ్యుడిగా నియామకం చేశారు. అదేవిధంగా నిమ్మకాయల రాము ను మాజీ ఎంపీ, గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షుడు నూకరాజు గంగరాజు అభినందించారు. ఈ సందర్భంగా హిందూపురం ఎన్డీఏ కూటమి నాయకులు, పలువురు హిందూ సంఘాల నాయకులు, బంధుమిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాబు షురూటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జయప్రదం చేయండి.

### వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్.



**గుడిబండ, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు శ్రీ మతి ఉషశ్రీ చరణ్ సారథ్యంలో మండల కేంద్రంలోని శ్రీ తుమ్మల మారెమ్మ దేవస్థానం వద్ద మంగళవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి , రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ ఆక్టివిటీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి మరియు హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి, మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప, గుడిబండ మండలం పార్టీ ఇన్చార్జి యువజన విభాగం అధ్యక్షులు , జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీ డి ఎల్ యంజార్ గౌడ్ హాజరు అవుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్ నాయకులకు సూచించారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి



**తాడిపత్రి,మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో బుధవారం ఒళ్ళు ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.





## బాబు మోసం యువతకు నో భవిష్యత్తు!

### ఇంటింటి ప్రచారంలో మొఘూల్ సైపుల్లా బేగ్

**అనంతపురం, మేజర్ న్యూస్:** అమలుకు నోచుకోని అబద్ధపు బూటకపు హామీలతో గద్దెనెక్కిన ఏపీ ముఖ్యమంత్రి బాబు మోసం, భవితకు నో గ్యారెంటీ అని కార్పొరేటర్, వైకాపా మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మొఘల్ సైఫుల్లా బేగ్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ.. పై ఇంటింట ప్రచారం నిర్వహించారు. అనంతపురం నియోజకవర్గం 29వ డివిజన్ లో నిర్వహించిన బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ" కార్యక్రమం ప్రజల అభిప్రాయాలను తీసుకుంటూ ముందుకు సాగింది. అనంతపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ మొఘల్ సైపుల్లా బేగ్ ఈ సందర్భంగా చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభిస్తుంది. సూపర్ సిక్స్ పథకాలంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్ర బాబు, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మరియు రైతులకు ఏ ఒక్క పంటకు నష్టపరిహారం చెల్లించలేని చేతకాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ అనంతపురం జిల్లా కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులేసు , అనంతపురం నియోజకవర్గం మైనారిటీ కార్యదర్శి షేక్ జావీద్ , హుస్సేన్ పీరా, శల్మియా, ఆదినారాయణ రెడ్డి ,జాకీర్ , అకీబ్ ,మనోజ్, నకీబ్, తదితరులు పాల్గొన్నారు.






## పెట్టుబడి దారి విధానం ప్రజలలో పోరాట స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి

### ఎస్ఐసియు పోలిట్ బ్యూరో సభ్యుడు రాధాకృష్ణ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఎన్జీవో హోం లో ఎస్.యు.సి.ఐ (కమ్యూనిస్టు) పార్టీ సంస్థాపకులు ఈ యుగపు గొప్ప మార్క్సిస్టు తత్వవేత్త కామ్రేడ్ శిబ్దాస్ ఘోష్ 49వ వర్ధంతి రాష్ట్ర స్థాయి సభను రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అనంతపురం జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ డి రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి మరియు కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ బి. ఎస్. అమర్నాథ్ మాట్లాడుతూ కామ్రేడ్ శిబ్దాస్ ఘోష్ స్వాతంత్రోద్యమంలో నిర్వహించిన పాత్ర, తదనంతరం మార్క్సిజంతో పరిచయం ఏర్పడటంతో, స్వంత్రానంతరం బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అధికారాన్ని భారత పెట్టుబడిదా రులకు బదలాయిం చారని, ప్రజలకు నిజమైన స్వతంత్రం ఇంకా రాలేదని భావించి లెనినిస్ట్ పార్టీ సూత్రాలకు భిన్నంగా నాటి ఐక్య సీ.పీ.ఐ. ఏర్పడిందని నిర్ధారించిన పిదప ఒక నిజమైన కమ్యూనిస్టు పార్టీ ప్రజల విముక్తికి, విప్లవం కొరకు తప్పనిసరి అని భావించి ఎస్.యు.సి.ఐ (కమ్యూనిస్టు) పార్టీని స్థాపించారు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం, నేటి టీడీపీ ప్రభుత్వం రెండు ప్రాంతీయ పెట్టుబడిదారీ పార్టీలే, కావునే ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయి. పెట్టుబడిదారులకు సారవంతమైన, విలువైన భూములను కట్టబెడుతున్నాయి అని అన్నారు. తరువాత మాట్లాడిన ముఖ్య ఉపన్యాసకులు ఎస్ యు సి ఐ (సి) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ రాధాకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ ఘోష్ నేటి సంక్షోభ పరిస్థితులను మార్క్సిజం లెనినిజం పై ఆధారపడి ఊహించారని, ఆయన నిర్ధారణలు వాస్తవం అయ్యాయి అన్నారు. ముఖ్యంగా స్టాలిన్ మరణం తరువాత అధికారం చేజిక్కించుకున్న రివిజనిస్టు కృశ్చేవ్ 1956లో జరిగిన రష్యా సీ.పీ.ఎస్.యూ పార్టీ 20వ మహాసభలలో సామ్రాజ్యవాదం ఓడించబడిందని, సోషలిస్టు శిబిరం గెలిచిందని డాంబికాలు పలికి యుద్ధాలు ఇక జరగవని నిర్ధారించాడు. ఐతే కామ్రేడ్ శిబ్దాస్ ఘోష్ లెనిన్ నిర్ధారణ ప్రకారం సామ్రాజ్యవాదం ఉనికిలో ఉన్నంత వరకు యుద్ధాలు సృష్టిస్తుందని చెప్పారు. అలాగే నేడు సామ్రాజ్యవాదుల యుద్ధాలు రష్యా, ఉక్రైన్ల మధ్య అలాగే అమెరికా మద్దతుతో ఇజ్రాయేల్ పాలెస్తీనలోని గాజా పై మరణహోమాలు జరుగుతున్నాయి. అలాగే శిబ్దాస్ ఘోష్ ఫాసిజం అనేది అంతమవ్వక పోవడమే కాకుండా పెట్టుబడిదారీ విధానం మరణావస్థకు చేరుకున్నప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించ లేక ప్రజా విప్లవ ఉద్యమాలను అడ్డుకోవటానికి అన్ని పెట్టుబడిదారి దేశాలలోనూ సాధారణ లక్షణంగా తయారయ్యింది. అలాగే మతము, బూర్జువా మానవతావాదాలు తమ ప్రగతికర పాత్రను కోల్పోయాయి, నేడు పెట్టుబడిదారి వర్గం ప్రజలలో పోరాట స్ఫూర్తిని దెబ్బతియ్యటానికి మొబైల్ ఫోన్ల ద్వారా సెక్స్ అడిక్షన్ ను పిల్లల్లో కూడా వ్యాప్తి చేస్తున్నాయి అన్నారు. ఈ సంక్షోభం నుండి బయటపడాలి అంటే కమ్యూనిస్టు విలువలను, అంటే వ్యక్తిగత అస్థి నుండి దాని మనోభావం నుండి విముక్తి అయ్యే పోరాటం నిమగ్నం అవ్వడమే పరిష్కారం అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఎస్ యు సి ఐ (సి) రాష్ట్ర నాయకులు గోవిందరాజులు ,లలిత, సుధీర్, గిరీష్, బసవరాజు, జిల్లా నాయకులు తబ్రేజ్ , సుబ్రమణ్యం, నాగ ముత్యాలు తదితర కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు.

## గుర్తుతెలియని ఫైల్స్ ఓపెన్ చేస్తే ఖాతాలో ఖజానా ఖాళీ అవుతుంది జాగ్రత్త...

### - ప్రజలారా సైబర్ మోసగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి..

### - రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** గుర్తు తెలియని ఫైల్స్ ను ఓపెన్ చేస్తే ఖాతాలో ఉన్న ఖజానా ఖాళీ అవుతుందని రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి ప్రజలను హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ ప్రజలు సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి వలలో పడవద్దని, వివిధ మార్గాల ద్వారా ప్రజలను మోసం చేయడానికి సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సైబర్ మోసాల బారిన పడకుండా ఉండటానికి ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూర్య మేజర్ న్యూస్ కు ఆదివారం వివరించారు. ముఖ్యంగా, గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్ లు, ఏపీకె ఫైల్స్, జీమెయిల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. లాటరీ తగిలిందని, బహుమతులు వచ్చాయని చెప్పే మోసపూరిత సందేశాలను నమ్మవద్దని కోరారు. అలాగే, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. ఆన్లైన్ లావాదేవీలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనుమానాస్పద లింక్లను క్లిక్ చేయవద్దని, తెలియని యాప్లను డౌన్లోడ్ చేసుకోవద్దని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్లు అనుమానం వస్తే, నెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలను కోరారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పోలీసులు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అని తెలిపారు. ఈకార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ పేర్కొన్నారు. ప్రజ లందరూ అప్రమత్తంగా ఉండి సైబర్ మోసా లను నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.